



# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

గురువారం 25 సెప్టెంబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8


# నేడో, రేపో రిజర్వేషన్ల జీవో?




- వెంటనే స్థానిక ఎన్నికల షెడ్యూల్ వెలువరించనున్న ఎస్ఈసీ
- ఆ మరుసటి రోజే నోటిఫికేషన్
- ఖరారైన రిజర్వేషన్లపై జీవో జారీకి కసరత్తు
- ఎన్నికలకు నవంబర్ వరకు గడువు కోరనున్న సర్కార్!
- ఇప్పటికే ఖరారైన రిజర్వేషన్లకు అనుగుణంగా జీవో జారీకి కసరత్తు
- రిజర్వేషన్ల ఖరారు సమాచారాన్ని అందించాలంటూ కలెక్టర్లను పంచాయతీరాజ్ శాఖ ఆదేశించిన సంగతి తెలిసిందే

**హైదరాబాద్**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించిన ప్రత్యేక జీవో.. గురు లేదా శుక్రవారం విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ముందుగా విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ సంక్షేమశాఖ లేదా ప్రణాళిక శాఖ జీవో జారీ చేస్తుందని సమాచారం. ఈ జీవో వచ్చాకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించి జీవో ఇవ్వాల్సి ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ రెండు జీవోలు వెంట వెంటనే వెలువడే - మిగతా2లో



# మోదీ సర్కార్‌కు చట్టబద్ధత లేదు

- ఓట్ల చోరీతో గెలిచిన ఈ ప్రభుత్వానికి.. నైతికంగా, రాజకీయంగా ఏ విలువా లేదు
- ఎక్కడ చూసినా 'ఓట్ చోర్.. గద్దీ ఛోడ్'
- కాంగ్రెస్ పోరాటంలో అంతా కలిసిరావాలి
- బెడిసికొట్టిన మోదీ 'కౌగిలింతల దౌత్యం'
- మిత్రదేశమంటూనే సుంకాలు వేసిన ట్రంప్
- అమెరికా జబ్బు కంటే చైనా మందు ప్రమాదం
- బిహార్‌లో సీడబ్ల్యూసీ భేటీలో తీర్మానం
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తరహాలో అత్యంత వెనుకబడ్డ బీసీలకు చట్టం

6లో

# జీతాలకు 20 శాతం



- ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లింపులపై 'కాగ్'లెక్క
- సామాజిక, ఆర్థిక రంగాల కోసం మొత్తం 62% ఖర్చు
- మెజారిటీ రాష్ట్రాల్లో విద్య, వైద్యం, వ్యవసాయం తదితరాలపైనే ఎక్కువ వ్యయం
- 2022-23లో రాష్ట్ర ఉద్యోగుల జీతాల కోసం 13.38 శాతం ఖర్చు పెట్టిన తెలంగాణ

**హైదరాబాద్**

ప్రభుత్వాలు చేసే మొత్తం ఖర్చులో 20 శాతానికి పైగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగుల జీతాల కోసం చెల్లించాల్సి వస్తోందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించింది. స్టేట్ ఫైనాన్సెస్–డెకేడల్ అనాలసిస్ పేరుతో 2013%-%14 నుంచి 2022-23 వరకు పదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన ఖర్చును కాగ్ విశ్లేషించింది. ఈ విశ్లేషణ ప్రకారం.. దేశంలోని సగం రాష్ట్రాలు (16) ఉద్యోగుల జీతాల కోసం తమ మొత్తం ఖర్చులో 20 శాతం కంటే ఎక్కువ చెల్లిస్తున్నాయని తెలిపింది. కాగ్ నివేదిక ప్రకారం.. మెజార్టీ రాష్ట్రాల్లో తొమ్మిది రంగాలపైనే ఎక్కువగా ఖర్చు జరుగుతోంది. విద్య– క్రీడలు, వైద్యం, వ్యవసాయం, ఇంధనం, గృహనిర్మాణం–పట్టణాభివృద్ధి, రవాణా, గ్రామీణాభివృద్ధి, పోలీస్, సాంఘిక సంక్షేమం–పోషణ రంగాలపైనే ఎక్కువగా రాష్ట్రాలు దృష్టి పెడుతున్నాయి. ఆయా రాష్ట్రాల మొత్తం రెవెన్యూ ఖర్చులో 61.64 శాతం ఈ రంగాల్లోనే జరుగుతోంది. నాగాలాండ్, హిమాచల్‌ప్రదేశ్, సిక్కిం, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, అరుణాచల్‌ప్రదేశ్, రాజస్తాన్, కేరళ, అసోం, పంజాబ్,



# నియామకాలు జరుపుకోవచ్చు

- తెలంగాణ హైకోర్టులో టీజీపీఎస్సీకి భారీ ఊరట
- అయితే ఆ నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని రిక్రూట్‌మెంట్ బోర్డుకు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం
- టీజీపీఎస్సీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తదుపరి విచారణను వచ్చే నెలకి వాయిదా

## సింగిల్ మార్కెట్లపై ఆధారపడటం తగ్గించాలి



- "పెరుగుతున్న అనిశ్చితులు, ప్రపంచ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్న సమయంలో మనం సమావేశం అయ్యాం
- ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయి
- సింగిల్ మార్కెట్, ఒకే సరఫరాదారుపై ఆధారపడటం తగ్గించుకోవాలి
- భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు

## భగ్గుమన్న లద్దాఖ్



- నలుగురి మృతి
- 70 మందికి పైగా గాయాలు
- లేహ్‌లో బీజేపీ ఆఫీసు దగ్ధం
- సెక్రటేరియట్ భవనానికి నిప్పు
- పోలీసులపై రాళ్లు రువ్విన ఆందోళనకారులు
- వాంగ్‌చుక్ నిరసన విరమణ
- ఆయన రెచ్చగొట్టడం వల్లే హింస.. కేంద్రం ఆరోపణ

## భారీగా మావోయిస్టుల లొంగుబాటు



- ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ ఎదుట లొంగిపోయిన 71 మంది మావోయిస్టులు
- వీరిలో 50 మంది పురుషులు, 21 మంది మహిళలు
- అందులో 30 మందిపై రూ.64 లక్షల రివార్డు

6

# తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే

- కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారు.
- కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు
- 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే



**హైదరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది కాంగ్రెస్ పార్టీ తీరు అని హరీశ్‌రావు విమర్శించారు. కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, - మిగతా2లో

# రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ కార్యాచరణ..

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**లిగిడ్డంగుల సంస్థ సామర్థ్యం మరో 5 లక్షల మెట్రిక్ టన్నుల పెంపుకు చర్యలు**
**లిసంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేస్తాం**
**లిఖమ్మం రూరల్ మండలం యం.**
**వెంకటాయపాలెంలో శీతల గోదాముల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 24** రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు, బుధవారం ఖమ్మం రూరల్ మండలం యం. వెంకటాయపాలెం గ్రామంలో 15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 9 వేల 700 మెట్రిక్ టన్నుల శీతల గోదాముల నిర్మాణానికి జిల్లా కలెక్టర్, సిపి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 10 సంవత్సరాల కాలంలో గత పాలకులు గిడ్డంగుల సామర్థ్యం 3 లక్షల మెట్రిక్ టన్నుల పెంచితే, మన ప్రజా ప్రభుత్వం 5 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులు చేపట్టిందని, రాబోయే 3 సంవత్సరాలలో వీటిని పూర్తి చేస్తామని అన్నారు. గిడ్డంగుల సంస్థ ద్వారా గతంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ గా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, 9700 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కోల్డ్ స్టోరేజ్ ను 15 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేసి, వాణిజ్య పంటలు పండించే రైతన్నలకు ప్రైవేటు కంటే అతి చౌకగా కోల్డ్ స్టోరేజ్ అందుబాటు లోకి తీసుకుని వస్తామని అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీ పూర్తి చేసామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతులను రాజు చేయడమే లక్ష్యంగా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తున్నా మని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల యూరియా సమస్య ఏర్పడితే ఢిల్లీలో రైతుల పక్షాన పోరాటం చేసి రైతులకు యూరియా సరఫరా చేసామని, రాబోయే వారం రోజులలో యూరియా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడతల్లో తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 15 కోట్ల అంచనాతో చేపట్టిన కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని, కోల్డ్ స్టోరేజ్ కోసం అవసరమైన 10 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని, మంత్రి ఆదేశాల మేరకు కోల్డ్ స్టోరేజ్ కు డబుల్ లైన్ రోడ్డు అనుసంధానం చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో స్థానికంగా రైతులకు మేలు జరుగుతుందని, ఉద్యానవన శాఖ పంటల ఉత్పత్తి పెరుగుతుందని, మిర్చి రైతులకు కూడా కోల్డ్ స్టోరేజ్



ఉపయోగ పడుతుందని అన్నారు. రైతులు కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కానున్న నేపథ్యంలో పంటల మార్పిడి విధానం అమలు చేయాలని, లాభాదాయక పంటల సాగు వైపు దృష్టి సారించాలని అన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గిడ్డంగుల శాఖ ఆధ్వర్యంలో పెద్ద గోడౌన్ రైతులకు అందుబాటులోకి వచ్చి భవిష్యత్తులో రైతులు మార్కెట్లో పంట మంచి ధర సాధించేందుకు కోల్డ్ స్టోరేజ్ మంచి అవకాశం లభిస్తుందని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి బాటలు పడతాయని సిపి ఆకాంక్షించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ స్థానిక రైతులకు ఉపయోగపడే విధంగా కార్పోరేషన్ చరిత్రలో మొట్టమొదటి సారిగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, దీనిని రైతులు పూర్తి స్థాయిలో ఉపయోగించు కోవాలని అన్నారు. మంత్రి సూచనల మేరకు రాష్ట్రంలో మరో 5 లక్షల టన్నుల గోదాములు నిర్మించి గిడ్డంగుల సంస్థ సామర్థ్యం 10 లక్షల టన్నులకు పెంచేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే మూడు లక్షల టన్నుల గోదాములు నిర్మాణానికి అవసరమైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఎండి కొర్ర లక్ష్మీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం లో అడవి బిడ్డలకు తీరని తిప్పలు..





**మణుగూరు సెప్టెంబర్ 24 (అక్షర రేఖ) న్యూస్ ప్రతినిధి దారెల్లి రాజేష్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని సుందరయ్య నగర్ ఆదివాసి గ్రామానికి చెందిన జ్యోతి అనే గర్భిణీ మహిళ కు పురిటి నొప్పులు రావడంతో డోలి కట్టి జానంపేట ఆస్పత్రికి తరలించిన జ్యోతి కుటుంబ సభ్యులు రోడ్డు మార్గం, సరిగా లేక ,అంబులెన్స్ వెళ్ళే మార్గం లేక పోవటం తో ఆదివాసిలకు ఈ తిప్పలు తప్పడం లేదు పినపాక నియోజకవర్గం మొత్తం కూడా ఆదివాసి నియోజకవర్గం ఇక్కడ స్థానికంగా ఎమ్మెల్యేలు కూడా ఆదివాసులే ఉంటారు అయినా కానీ స్థానిక ఎమ్మెల్యేలు ఆదివాసులకు చేసిన మేలు అంటూ చెప్పుకోడానికి ఏమీ లేదు అనేక కుగ్రామాలు నేటికీ రోడ్డు సౌకర్యం లేని గ్రామాలు అనేకం అదేవిధంగా వానాకాలం వస్తే మలేరియా డెంగ్యూ విష జ్వరాలు ప్రభలే గ్రామాలు చాలా ఉన్నాయి వీరికి తాగడానికి మంచినీటి సౌకర్యం కూడా ఉండదు ఆదివాసీలను ఆదివాసి గ్రామాలను ఉద్ధరిస్తామని చెప్పుకొని ఎన్నికలలో మాయ మాటలు చెప్పి గెలిచిన నియోజకవర్గ ఎమ్మెల్యేలు తర్వాత ఆదివాసి గ్రామాలను కన్నెత్తి చూసిన సందర్భాలు లేవు అనే చెప్పుకోవాలి ఐటిఐ నుండి ఆదివాసి గ్రామాలను అభివృద్ధి పరచడానికి అనేక నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కూడా వాటిని ఆదివాసి కు గ్రామాలను అభివృద్ధి పరచడంలో స్థానిక ఎమ్మెల్యేలు ఘోరంగా విఫలం చెందారని చెప్పుకోవాలి ఇటు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి నిధులు కేటాయించకపోగా కేంద్ర ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా ఇస్తున్న నిధులను సద్వినియోగపర్చుకోవడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు ఘోరంగా విఫలం చెంగారనే చెప్పుకోవాలి వీరిన మనం గెలిపించుకున్నది అని గిరిజన గ్రామ వాసులు వాపోతున్నారు ఇకనైనా ఆదివాసి గిరిజన గ్రామాలను అభివృద్ధి పరచడంలో పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణమే ఆదివాసి గ్రామాలను అభివృద్ధి పరచాలని లింగంపల్లి రమేష్ డిమాండ్ చేయడం జరిగింది.

## షేక్. గౌస్ కుటుంబానికి అండగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 24** బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం కి చెందిన షేక్. గౌస్ (40), అనారోగ్య సమస్యల కారణంగా ఆసుపత్రి నందు చికిత్స చేయించుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం ఎదులాపురం నందు వెళ్లి అర క్వింటా బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందించి వారి కుటుంబాన్నీ ఓదార్చారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. సురేష్,ఎర్ర. శేఖర్ రెడ్డి, వెంపటి వెంకన్న, సురేష్ రెడ్డి,కళ్లెం. శేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నయా ఈద్గా లో పార్కింగ్ సౌకర్యం కల్పించాలి



**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 24, సిద్దిపేట ప్రతినిధి.** జవహర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అనుబంధ సంస్థ పురాణ, నయా ఈద్గా(శ్మశాన వాటిక) కమిటీ డిమాండ్.– వికలాంగుల కాలనీలోగల నయా ఈద్గాకు ఇంచార్జ్ గా ముబషీర్(అబ్బు), సహాయకులుగా ఎస్.సయ్యద్, మహ్మద్ మోయినుద్దీన్ కమిటీ నుండి అక్తార్, ఆటో మౌలాన తొలగింపు. పోలీసు అధికారులకు ధన్యవాదాలు తెలియజేసిన కమిటీ సభ్యులు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, బాలాజీనగర్, వికలాంగుల కాలనీలోగల నయా ఈద్గా(ముస్లిం శ్మశాన వాటిక) గ్రేవ్ యార్డ్ అభివృద్ధిలో బాగంగా పార్కింగ్ కొరకు స్థలాన్ని కేటాయించాలని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ పాషామియా, కార్యదర్శి టి.కాలేషా డిమాండ్ చేశారు. సెప్టెంబర్–24, 2025, బుధవారం రోజు స్థానిక చెన్నాపురం దేవేందర్ నగర్ లో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీకి అనుబంధ సంస్థ అయిన పురాణ, నయా ఈద్గా కమిటీ సభ్యుల సమావేశం పురాణ ఈద్గా ఇంచార్జ్ షేక్ హామద్ అధ్యక్షతన జరిగింది. గత 14 సంవత్సరాలుగా నయా ఈద్గా అభివృద్ధి ఆమడదూరంలో ఉందని, దాన్ని అభివృద్ధికి ప్రతి సభ్యుడు పాటుపడాలని ఎం.డి షాషామియా, టి.కాలేషా సూచించారు. గతంలో కొనసాగిన ఇంచార్జ్ అవినీతి, అక్రమాలకు పాల్పపడి, ముస్లిం ప్రజల విశ్వాసాన్ని వమ్ముచేశారని ఆరోపించారు. మోహన్ రావు కాలనీలోగల పురాణ ఈద్గా నిర్వాహకుల సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరం నయా ఈద్గాలో రంజాన్, బక్రీద్ పండుగల ప్రార్థనలు సజావుగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ధఫ్నా, ప్రార్థనల సందర్భంగా వజూ, నమాజ్ చేసుకోవడానికి నీటి సౌకర్యం కల్పించుకోలేక పోతున్నామని ఆవేదన చెందారు. నయా ఈద్గా అభివృద్ధిలో బాగంగా బోరుబావి, పార్కింగ్, ఈద్గా చుట్టూ ఫెన్సింగ్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడానికి క్రుషి చేయాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. అనంతరం నయా ఈద్గా ఇంచార్జ్గా ముబషీర్(అబ్బు), సహాయకులుగా ఎస్.సయ్యద్, మహ్మద్ మోయినుద్దీన్ ను కేటాయిస్తున్నట్లు తీర్మానించారు. మరియు ఈద్గా పేరుతో మట్టి అక్రమ తవ్వకాలకు, అవినీతికి పాల్పడి, కమిటీల నుండి తోలగించబడిన మహ్మద్ యూసూఫ్ ఖాద్రీ అనే వ్యక్తితో కలిసి, కమిటి నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అక్తార్, మౌలాన లను తొలగిస్తూ, వారి స్థానంలో మరో ఇద్దరిని సహాయకులుగా తీసుకోవడానికీ తదుపరి సమావేశంలో చర్చించాలని, అదేవిధంగా ప్రభుత్వం, అధికారులు నయా ఈద్గాకు పార్కింగ్ స్థలం కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ పలు తీర్మానాలు చేశారు. మంగళవారం రోజున కమిటీ సభ్యులు మిలాన్ ఉన్ నబీ ప్రదర్శనను ప్రశాంతంగా జరగడానికి క్రుషి చేసిన పోలీసు అధికారులను, పోలీసులను కలిసి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈపై సమావేశంలో మహ్మద్ ఖాన్ సాబ్, ఎండి సోహెల్, గౌస్ బాబా, వహీద్, సలావుద్దీన్, అఫ్జల్, షఫీ, హబీబ్, ఎండి మతిన్, అలీ, షాకీర్, మోహిత్, ఎండి మౌలా తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## 14వ డివిజన్ కొత్తగూడెంలో ఘనంగా బతుకమ్మ సంబరాల



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 24** ఖమ్మం నగర పాలక సంస్థ 14వ డివిజన్ కొత్తగూడెం సిపిఐ కార్యాలయం ఎదుట కోలాహలంగా అంత్య వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ వేడుకలు సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పగడాల మల్లేష్ మాట్లాడుతూ. ఖమ్మం నగర పాలక సంస్థ 14వ డివిజన్ కొత్తగూడెంలో గత అనేక సంవత్సరాలుగా సిపిఐ కొత్తగూడెం శాఖ కార్యాలయం ఎదుట బతుకమ్మ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో కులమతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో మహిళలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూడవ రోజు ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం సమర్పిస్తూ.. బతుకమ్మను భక్తితో కొలుస్తున్న ఖమ్మం నగరం ఆడపడుచులకు ముద్దపప్పు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ బతుకమ్మ సంబరాలతో పాటు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు జరుగుతాయని సెప్టెంబర్ 26న శుక్రవారం కుంకుమ పూజ, సెప్టెంబర్ 29న మహాన్నదాన ప్రసాదాలు పంపిణీ కార్యక్రమాలు ఉంటాయని కుంకుమ పూజ, అన్నదానం కార్యక్రమంలో మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రావుల హనుమంతరావు, మాకనబోయిన నాగేశ్వరరావు, బుడిగ వెంకన్న, చింతకాయల లక్ష్మీనారాయణ, భూమ జాను, ఎస్.కె లాలు, టెంట్ లక్క రేణుక, అమరారపు వెంకటమ్మ, మాకనబోయిన పార్వతమ్మ, రామానుజం లాలమ్మ, అమరారపు నాగయ్య, కోలా ఎల్లయ్య, తూము రాధ, శీతల కళ్యాణి, భమా రామ్మూర్తి, లింగబోయిన బాబు, దంతాల శ్రీకాంత్, నాగటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ తల్లి ఆలయంలో అన్నపూర్ణ దేవిగా అమ్మవారు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 24** తల్లాడలోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవరాత్రులులో మూ డవ రోజు అమ్మవారు గాయత్రీ దేవిగా అవతారంతో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు బుధవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కోట మైసమ్మ తల్లి ఆలయ చైర్మన్ లగడపాటి నెహ్రూ భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ప్రతి ఏడాది ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరగటం ఆనవాయితీ. అందులో భాగంగా భక్తులు అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరిస్తున్నారు.

## ఆరెంపులలో ఆనందోత్సవం పొంగులేటి క్రీమ్ కలర్ కుర్తా పైజామా ప్రత్యేక ఆకర్షణ!

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 24** ఖమ్మం రూరల్ : ఆరెంపుల గ్రామం బుధవారం పండుగ వాతావరణంలో కళకళలాడింది. కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గుమ్మాల వద్ద పూలతోరణాలు... ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులు... గృహాల చుట్టూ వినిపించిన మంగళధ్వానాలు కొత్త జీవితానికి సంకేతాలు వెలిగించాయి. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన ఈ గ్రామంలో గృహప్రవేశాలు ఘనంగా జరగగా... ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాకతో ఉత్సవం మరింత ఉప్పొంగింది. ఈ వేడుకలో మంత్రి పొంగులేటి వస్త్రధారణ ప్రత్యేక ఆకర్షణగా అందరి చూపులను కట్టిపడేసింది. ఆయన ధరించిన క్రీమ్ కలర్ కుర్తా పైజామా అందరి దృష్టిని తనవైపు తిప్పేసింది. గ్రామస్తులు



"పొంగులేటి శీనన్న సాదాసీదా స్టైల్ ఎంత బాగుందో!" అంటూ చర్చించుకున్నారు. కొత్తగా గృహ ప్రవేశం చేసుకున్న వారందరికీ మంత్రి పొంగులేటి అభినందనలు తెలిపి... పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

## కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు డైరెక్టర్ అంబోజి. లక్ష్మయ్య కు సొసైటీ.చైర్మన్ ఇవ్వాలి

**అక్షర్ రేఖ న్యూస్ ప్రతినిధి యాచారం సెప్టెంబర్ 24 .9 .2025** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు నమస్కారం అంబోజి. లక్ష్మయ్య గ్రామం చింతుల్ల. యాచారం మండల నివాసి నేను 50 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం ఎల్లవేళలా ఎన్నో కష్టాలు పడ్డాను ఎన్ని ఆటుపోట్లు వచ్చినా ఎదుర్కొని నిలబడ్డాను నేను ఒక రైతు బిడ్డను వ్యవసాయం నమ్ముకున్న కష్టజీవిని అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సహకార సంఘం బ్యాంక్ డైరెక్టర్ గా పనిచేస్తున్నాను కష్టకాలంలో తోటి వారిని కూడా గట్టి కాంగ్రెసు పార్టీని గట్టిగా నిలబెట్టి .గాంధీ సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నాను ఎన్ని ఇబ్బందులు వచ్చినా పార్టీ జెండాను వదలకుండా 50 సంవత్సరాలుగా కష్టపడుతున్నాను .అని రాజకీయ పార్టీలతో పోరాడి కాంగ్రెస్ పార్టీ జెండా మా గ్రామంలో ఎగరవేశాం. యాచారం మండలం సహకార సంఘం చైర్మన్ అవకాశం సొసైటీ ఏర్పడిన నుండి నేటి వరకు బీసీ మరియు ఇతర వర్గాల వాళ్లు ఎవరు కూడా చేయలేదు. కానీ .ఈచిన్న అవకాశం కనిపిస్తారని. కోరుతున్నాను. గౌరవ



శ్రీ ఎమ్మెల్యే పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎల్లవేళల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండే మా గౌరవనీయులు మల్రెడ్డి రంగారెడ్డి గారిని కోరుకుంటున్నాం నాకు చైర్మన్ పదవి ఇస్తే నికార్సైన కాంగ్రెస్ పార్టీ కష్టపడే గౌరవం తగ్గినట్టుగా ఉంటుందని భావిస్తున్న నాతో పోటీగా ఉన్నవాళ్లు ఎప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీకి గాను మన శాసన దయచేసి పెద్ద మనసుతో ఆలోచించండి మల్రెడ్డి రంగారెడ్డి గారు ఎప్పుడూ కష్టపడే కార్యకర్తలకు పెద్దపీట వేస్తారు. మల్రెడ్డి రంగారెడ్డి గారు ఎప్పుడు బడుగు బలహీన వర్గాల పేదల వైపే ధన్యవాదాలు యాచారం సొసైటీ డైరెక్టర్ లక్ష్మయ్య

## బతుకమ్మ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్న అరెల్లి కిరణ్ గౌడ్

**మహిళలు, యువకుల అభినందనలు**





**అక్షర రేఖ మంథని/పెద్దపల్లి, సెప్టెంబర్ 24(జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** బతుకమ్మ నిమజ్జనంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాల కోసం మాజీ వార్డు సభ్యుడు, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ అరెల్లి కిరణ్ గౌడ్ స్వంత నిధులతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బుధవారం గ్రామంలో పర్యటించిన ఆయన, బతుకమ్మ నిమజ్జనం జరిగే పలు చోట్ల లైట్లు ఏర్పాటు చేయించారు. మంథని మండలం సూరయ్యపల్లి నుండి రచ్చపల్లి వెళ్లే దారిలో వాగు వద్ద ఐమాక్స్ ఫ్లడ్‌లైట్స్ ఏర్పాటు చేసి, రోడ్లను శుభ్రం చేయించారు. అదేవిధంగా మంథని దారిలోని జనగలంతా వాగు వద్ద కూడా ఫ్లడ్‌లైట్స్, ప్లాట్‌ఫాం ఏర్పాట్లు చేయించి, క్లీనింగ్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. బతుకమ్మ నిమజ్జనానికి సౌకర్యాలు కల్పించినందుకు గ్రామ మహిళామణులు కృతజ్ఞతలు తెలిపారు. యూత్ సభ్యులు అరెల్లి కిరణ్ గౌడ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ:"రాబోయే రోజుల్లో సూరయ్యపల్లి గ్రామాన్ని రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి యువనేత శ్రీ దుద్దిళ్ల శ్రీనుబాబు గారి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తాను" అని తెలిపారు.

# దసరా సెలవులలో ఊళ్ళల్లోకి వెళుతున్నారా జాగ్రత్త

**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 24, సిద్దిపేట ప్రతినిధి.** బతుకమ్మ/ దసరా పండుగల రోజుల్లో ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు, దొంగతనాలు జరగకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులు, బంగారం, దొంగల బారిన పడకుండా తగు జాగ్రత్తలు వహించాలి దొంగతనాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది సిద్దిపేట జిల్లాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు సహకరించాలి పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., గారు బతుకమ్మ దసరా పండుగ దృశ్య చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నాం. మరియు పట్టణాలలో గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నాం ముఖ్యంగా సోషల్ మీడియా వాట్సప్ స్టేటస్ లలో మేము మా గ్రామానికి వెళుతున్నాము అని సమాచారం పెట్టవద్దు స్టేటస్ లో కూడా పెట్టుకోవద్దు దొంగతనాలనివారణకు ఈ కింది జాగ్రత్త చర్యలు తీసుకోవాలి ఉదయం/పగలు వేళలల్లో పేపర్లు, ఖాళీ సంచులు, పూల మొక్కలు, తదితర వస్తువులను విక్రయించే వారిపై నిఘా పెట్టాలి. రాత్రివేళ అనుమానంగా కాలనీలో సంచరించేవారి గురించి పోలీసులకు వెంటనే సమాచారం అందించాలి. 3.శివారు కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతికినట్లు కనిపిస్తే అప్రమత్తం కావాలి. విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి మోసపోవద్దన్నారు. ఇరుగు పొరుగు వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం మంచిదని సూచించారు. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని వచ్చేలా చూసుకోవాలన్నారు. పక్కింటి వారిద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవటం మంచిదన్నారు. ఇంట్లో కుటుంబసభ్యులు బయటకు వెళ్ళినప్పుడు ఇంట్లో ఉన్న మహిళలు, వృద్దుల వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని, ఏమరుపాటుగా ఉండవద్దని హెచ్చరించారు. ఊరు వెళ్ళేటప్పుడు ఖరీదైన వస్తువులను ఇంట్లో పెట్టకపోవటమే మంచిదన్నారు.వాటిని బ్యాంక్ లాకర్లో పెట్టుకోవాలన్నారు. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వడంమంచిదన్నారు. పోలీస్‌శాఖ వారికి కొత్తవారి కదలికలపై, దొంగతనాలపై అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించాలని కోరారు. ప్రత్యేకంగా చుట్టు పక్కల వారి సెల్‌ఫోన్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. .ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు సమీప పోలీస్‌స్టేషన్లను సంప్రదించాలని తెలిపారు. 13 రాత్రి సమయంలో బీట్, మరియు పెట్రోలింగ్ గస్తి ముమ్మరం చేయబడును, 14 బయటికేల్లేటప్పుడు తాళలను ఒకటికి రెండు సార్లు సరిచూసుకోండి. 15 కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం 16 దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. 17 తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ /పెట్రోలింగ్ కానిస్టేబుల్ ల నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం. 18 బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. 19 ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. 20 గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. 21 బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. 22 ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. ఊరికి వెళ్లే హడావుడిలో ఇంట్లో ఇంట్లో విలువైన వస్తువులు మరిచిపోవద్దని పోయిన తర్వాత బాధపడే బదులు ముందే జాగ్రత్త చర్యలు తీసుకుంటే



అందరికీ మంచిదని సూచించారు. బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా పెద్ద పెద్ద కంపెనీలు మంచి మంచి ఆఫర్లు ఇచ్చినందున ఇదే అదునుగా భావించి సైబర్ నేరగాళ్లు డూప్లికేట్ ఐడి క్రియేట్ చేసి ప్రజలను మోసం చేసే అవకాశం ఉన్నందున, ఆన్లైన్ షాపింగ్ చేసేవారు అప్రమత్తంగా ఉండాలని పూర్తి అవగాహన కలిగి ఉండి షాపింగ్ చేయాలని సూచించారు. మోసపోయి విలువైన డబ్బులు పోగొట్టుకోవద్దనితెలిపారులి అవసరం లేకుండా వచ్చే మెసేజ్ లల్లో బ్లూ కలర్ లింకులను ఓపెన్ చేయవద్దని, ఓపెన్ చేసి కష్టపడ్డ సొమ్మును పైబర్ నేరగాళ్లకు అప్పగించ వద్దని సూచించారు. లాటరీ తగిలిందని, ఏదో గిఫ్ట్ వచ్చిందని, కారు వచ్చిందని, బైక్ వచ్చిందని, డబ్బులు వచ్చాయని, విలువైన వస్తువులు తక్కువ ధరకు ఇస్తామని, వచ్చే లింకులను నమ్మవద్దు వచ్చే మెసేజ్లను నమ్మవద్దు నమ్మి మోసపోవద్దు సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా వుండాలి సైబర్ నేరాల్లో మీరు డబ్బులు పోగొట్టుకున్నారా వెంటనే లేదా, 24 గంటల లోపు ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ. సైబర్ నేరం జరగగానే తక్షణమే ఫోన్ చేయవలసిన నెంబర్లు జాతీయ హెల్ప్ లైన్ నం. 1930, 112, 100. లో పిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. అత్యవసర సమయంలో డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు.

## క్రాంతి జూనియర్ కళాశాలలో

ఘనంగా జాతీయ సేవా పథక దినోత్సవం ..

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్**






**సెప్టెంబర్ 24** వైరా స్థానిక ఠాగూర్ వారి ఎస్ ఆర్ క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక దినోత్సవ వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా దృక్పథం, శాస్త్రీయ దృక్పథం, అలవర్చుకుని నవ సమాజ నిర్మాణం కోసం తమ వంతు కృషి చేయాలని, తమదైన శైలిలో విలక్షణమైన పద్ధతిలో సమాజ అభివృద్ధికి, శ్రేయస్సుకు తోడ్పడాలని, మహనీయుల స్ఫూర్తి తో ముందుకు సాగాలని మీరు చదివే చదువును పరోక్షంగా సమాజ సేవలో ప్రతిక్షేపించాలని పేర్కొన్నారు. జాతీయ సేవా పథక చిహ్నంలో నీ రంగులను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, పాటలు మొదలైన అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లింగారావు, మజీద్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ స్కీముల ప్రైవేటీకరణపై ఏఐటీయూసీ హెచ్చరిక

కార్మికుల పోరాటాలు తప్పవు ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్



**అక్షర రేఖ గోదావరిఖని /పెద్దపల్లి, సెప్టెంబర్ 24 ( జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** భవన నిర్మాణం మరియు ఇతర రంగాల కార్మిక సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం యత్నిస్తోందని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రటరీ కడారి సునీల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జీఓ నం.12 ద్వారా 346 కోట్ల రూపాయలను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం అన్యాయమని, వెంటనే సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యతేనని గుర్తుచేసిన ఆయన, పెండింగ్‌లో ఉన్న క్లైమ్లను తక్షణం పరిష్కరించాలని, సి.ఎస్.సి. సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేసి అందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చని పక్షంలో కార్మికులతో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రాథమిక పాఠశాలల్లోని ప్రీ ప్రైమరీ విభాగం లో బోధకులు, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ జిల్లా/ అక్షర రేఖ) సెప్టెంబర్ 24** తెలంగాణ ప్రభుత్వం జిల్లాలోని 12 మండలాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించుటకు ప్రభుత్వం అనుమతించినందున పాఠశాలలో బోధకులుగా, ఆయాగా రెండు పోస్టులు మంజూరు చేసారని, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు లు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్ట్ కు కనీస అర్హతగా ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని, బాల్య విద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హతలు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, బోధనలో పూర్వ అనుభవం కలవారికి వితంతువులు కు ప్రత్యేక వెయిటేజ్ ఇవ్వబడుతుందన్నారు. ఆయా పోస్ట్ కు కనీస విద్యార్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత చెంది ఉండాలని, జిల్లాలోని సంబంధిత మండలానికి చెందిన గ్రామపంచాయతీ పరిధిలో నివాసం కలిగి స్థానికత పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థులు 18 సంవత్సరంల నుండి 44 సంవత్సరముల మధ్య వయసు కలిగి ఉండాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయో సడలింపు వర్తిస్తుందన్నారు



PRE-PRIMARY LIST : JANGAON DISTRICT

| SL. NO | MANDAL | UDISE | NAME OF THE SCHOOL | No. of Post of Instructor | No. of Post of Aayas |
|---|---|---|---|---|---|
| 1 | PALAKURTHY | 36191101101 | MPPS PALAKURTHY | 1 | 1 |
| 2 | PALAKURTHY | 36191100401 | MPPS GUDUR | 1 | 1 |
| 3 | DEVARUPPULA | 36191200715 | MPPS SINGARAJPALLY | 1 | 1 |
| 4 | DEVARUPPULA | 36191000702 | MPPS KOLUKONDA | 1 | 1 |
| 5 | RAGHUNATHPALLY | 36190501601 | MPPS KANCHANAPALLY | 1 | 1 |
| 6 | RAGHUNATHPALLY | 36190500203 | MPPS QUILASAPUR | 1 | 1 |
| 7 | JANGAON | 36190801901 | MPUPS YASHWANTHPUR | 1 | 1 |
| 8 | JANGAON | 36190802007 | MPPS RAJEEVNAGAR COLONY | 1 | 1 |
| 9 | JANGAON | 36190801301 | MPUPS PASARAMADLA | 1 | 1 |
| 10 | GHANPUR STN. | 36190401203 | MPPS GHANPUR STN. | 1 | 1 |
| 11 | ZAFFARGADH | 36190301301 | MPPS THAMADAPALLY -G | 1 | 1 |
| 12 | KODAKANDLA | 36191200715 | MPPS KODAKANDLA | 1 | 1 |
| | TOTAL: | | | 12 | 12 |

District Collector & Chairman
SS, Jangaon

నియామకాలు పూర్తిగా తాత్కాలికమని గౌరవ వేతనం గా ప్రతి విద్యా సంవత్సరానికి 10 నెలలు మాత్రమే చెల్లించడం జరుగుతుందన్నారు. బోధకులకు 8వేలు, ఆయా లకు 6వేలు గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందని ఈనెల 24వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి దరఖాస్తులను అక్టోబర్ 4వ తేదీ వరకు స్వీకరిస్తారన్నారు.

## గ్రీన్ హైవే రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకున్న పుట్టపాక గ్రామస్థులు

ప్రభుత్వ అధికార యంత్రాంగం పూర్తి స్థాయి పరిహారం చెల్లించకుండా దౌర్జన్యంతో పనులు ప్రారంభించడంతో గ్రామస్తుల ఆందోళన.

**అక్షర రేఖ మంథని/పెద్దపల్లి, సెప్టెంబర్ 24(జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** మంథని మండలం పుట్టపాక గ్రామంలో భూ నిర్వాసితులు పుట్టపాక దగ్గర నిర్మిస్తున్న గ్రీన్ హైవే నిర్మాణ పనులను అడ్డుకున్నారు.బుధవారం రోజున మంథని మండలం పుట్టపాక దగ్గర నిర్మిస్తున్న నాగ్ పూర్,విజయవాడ గ్రీన్ హైవే నిర్మాణ పనులను చేపట్టడానికి వచ్చిన రోడ్డు నిర్మాణ అధికారులను, జెసిబిలను భూ నిర్వాసితులు చేపట్టిన ఆందోళనతో పోలీస్ పహార మధ్య ఉద్రిక్తంగా మారింది.మొత్తం 108 కి.మీ దూరం నిర్మించే జాతీయ రహదారి పనులను మూడు ప్యాకేజీల కింద విభజించారు.1వ ప్యాకేజీలో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రసూల్‌పల్లి నుంచి మంథని మండలం పుట్టపాక వరకు 31 కి.మీ దూరానికి రూ.873కోట్లు,2వ ప్యాకేజీ కింద పుట్టపాక నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంగిడిపల్లి వరకు 38 కిలోమీటర్ల దూరానికి రూ.881కోట్లు,3వ ప్యాకేజీ కింద భూపాలపల్లి జిల్లా పంగిడిపల్లి నుంచి హనుమకొండ జిల్లా ఊరగొండ వరకు 39 కి.మీ దూరానికి రూ.851 కోట్లు కేటాయించారు.డివిజన్‌లో మొత్తం 204.46 హెక్టార్ల భూమిని సేకరించారు. ఇప్పటివరకు 164.49 హెక్టార్లకు పరిహారం చెల్లించగా,వివిధ కారణాలతో 19.73 హెక్టార్లు చెల్లింపులు




జరగాల్సి ఉంది.1,519 మంది నిర్వాసితుల్లో 1,303 మందికి రూ.47.13 కోట్ల పరిహారం అందించారు.మరో 216 మందికి రూ.8.51 కోట్లు చెల్లించాలి.సాగులో ఉన్నవారి పేరిట రికార్డులో లేకపోవడం, సాదా బైనామాలు ఉండటం, వివాదాలు,కోర్టు కేసులతో పరిహారం చెల్లింపులో జాప్యం చోటుచేసుకుంటుంది. భూనిర్వాసితులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పరిహారం చెల్లింపులో అన్యాయం జరిగిందంటూ రైతులు ఆర్బిట్రేషన్ కింద కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.దీంతో పరిహారం మొత్తాన్ని పెంచారు. రూ.51.17 కోట్లు మంజూరు కాగా ఇప్పటివరకు రూ.46.12 కోట్లు చెల్లించగా ఇంకా రూ.5.04 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉంది.రికార్డులు సరిగ్గా లేని వారికి పరిహారం చెల్లించలేక పోతున్నామని అధికారులు వివరణ ఇచ్చారు.రి

## రామగుండం ఎన్టీపీసీలో యూనియన్ ఎన్నికల జోరు

మాక్ డ్రిల్‌తో సన్నాహాలు పూర్తి

సెప్టెంబరు 25న పోలింగ్..ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3.30 వరకు

**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 24 ( జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** రామగుండం ఎన్టీపీసీలో సెప్టెంబరు 25న జరగనున్న యూనియన్ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పోలింగ్ ఉదయం 6.00 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 3.30 గంటలకు ముగియనుంది. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఆటంకం లేకుండా ఉండేందుకు, పోటీ యూనియన్ల ఆధ్వర్యంలో బుధవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. రేపటి పోలింగ్





సజావుగా సాగేందుకు ఈ ప్రయత్నం ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈసారి మూడు ప్రధాన యూనియన్లు బరిలో ఉన్నందున, ఎన్నికలపై ఉద్యోగుల్లో ఉత్సాహం నెలకొంది. అన్ని యూనియన్లు తమ అభ్యర్థులకు మద్దతు లభించేలా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఎన్నికల భద్రతా చర్యలు, లాజిస్టిక్ ఏర్పాట్లు పూర్తయ్యాయని, స్వేచ్ఛా, నిష్పక్షపాత వాతావరణంలో ఎన్నికలు జరుగుతాయని యాజమాన్యం హామీ ఇచ్చింది.

## లివిసునూరురామచంద్రారెడ్డి అవతారం ఎత్తిన

పొట్టపల్లి కళాధర్ రావు కుటుంబంలి



**రఘునాథపల్లి/ అక్షర రేఖ) సెప్టెంబర్24** పేద రైతుల భూములు ఆక్రమణకు ప్రయత్నం గుండాలను పెట్టి రైతుల పంటలు ధ్వంసం సిపిఎం బృందం పర్యటనలో వెలుగులోకి వచ్చిన దౌర్జన్యాలు బాధితులకు అండగా ఉంటామని సిపిఎం జిల్లా కమిటీ రఘునాథ్ పల్లి. రఘునాథ్ పల్లి మండలం అశ్వరావు పల్లి గ్రామంలో సర్వేనెంబర్ 217 లో 11.12 ఎకరాల 12 గుంటల వ్యవసాయ భూమి మండల ఎల్లయ్య మండల వెంకటయ్య కుటుంబం గత 70 సంవత్సరాలుగా నాలుగు తరాల నుండి వ్యవసాయం చేసుకొని పేద కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి .ఈ క్రమంలో గత రెండు సంవత్సరాల నుంచి ఈ భూమిని కళాధర్ రావు కుటుంబం అక్రమంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు బాధితులు సిపిఎం జిల్లా కమిటీని ఆశ్రయించగా బుధవారం రోజున సిపిఎం బృందం అశ్వరావు పల్లి గ్రామంలో రైతులకు సంబంధించి భూమిని పరిశీలించడం జరిగింది అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పంటను దోచుకోవడానికి వచ్చిన విష్ణు నూర్రామచంద్రారెడ్డి కథలాగా ఉందని కనుక రెడ్డి అన్నారు 70 సంవత్సరాలుగా పేద రైతులు సాగు చేసుకుంటున్న భూమిని 217సర్వే నెంబర్ తో సంబంధంలేని కళాధర్ రావు కుటుంబం పేద రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి పంటలను ధ్వంసం చేస్తూ పైపులను నరికి వేస్తూ కరెంటు స్టార్టర్లు ధ్వంసం చేస్తూ గుండాలని పెట్టి మహిళలపై రైతులపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ మాకు జూపల్లి కృష్ణారావు బంధువని రాష్ట్ర ప్రభుత్వంలో చాలామంది పెద్దలు మాకు అండగా ఉన్నారని మా దగ్గర గన్ను ఉన్నదని బెదిరింపులకు పాల్పడుతూ దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారు ఈ దాడులు దౌర్జన్యాలపై పోలీసులు సరైన పాత్ర పోషించడం లేదన్నారు. ఈ భూములు వదిలిపెట్టి పోకపోతే దసరా లోపు మిమ్ములను చంపేస్తామని బెదిరిస్తున్నారని బాధితులు సిపిఎం బృందానికి మీడియాకి చెప్పడం జరిగింది సర్వే అధికారులు కళాధర్ రావుకు సహకరించే పద్ధతిలో వ్యవహరించారన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు ఇట్టి విషయంలో స్పందించి సర్వే చేయించి పేదలకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు బెదిరింపులకు పాల్పడుతున్న కళాధరరావు కుటుంబంపై పోలీసు వారు సరైన చర్యలు తీసుకొని బాధితులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పేద రైతుల పక్షాన జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు బొట్లశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ మండల నాయకులు పొదల నాగరాజు పొదల లవ కుమార్ కడారి ఆంజనేయులు కడారి ఐలయ్య శాగా సాంబరాజు మీసరగండ్ల నరసయ్య కొలెపాక బుచ్చయ్య నీళ్ల శ్రీనివాస్ సుక్కాల చిన్న సమ్మయ్య అనిల్ సాంబరాజు రమేష్ మరియు బాధితులు తదితరులు పాల్గొన్నారు

## పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నేత అడపా అనిల్ చౌదరి..




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 24** తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు గ్రామానికి చెందిన యువ నేత కడప అనిల్ చౌదరి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా జ్వరాలతో బాధపడుతున్న మధు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు కుటుంబాలను ఆయన పరామర్శించారు. జ్వరాలతో భయపడ వద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్యాణపు వెంకటయ్య, క్రిష్ణయ్య, నాగేశ్వరావు, వీరబాబు. పాల్గొన్నారు.

## సింగరేణిలో 1258 మంది బదిలీ వర్కర్లకు జనరల్ అసిస్టెంట్లుగా పదోన్నతి

సీఎండీ ఎన్. బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వుల విడుదల



**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 24 ( జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా పనిచేస్తూ భూగర్భ గనులు, ఓపెన్‌కాస్ట్ గనులు, సర్ఫేస్‌లలో 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి 1గా క్రమబద్ధీకరించేందుకు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. 2024 డిసెంబర్ 31 లోపు సేవలందించినవారు..భూగర్భ గనుల్లో 190 మస్టర్లు, ఓపెన్‌కాస్ట్ లేదా సర్ఫేస్‌లో 240 మస్టర్లు పూర్తి చేసిన వారు ఈ క్రమబద్ధీకరణలో భాగమవుతారని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం సీఎండీ ఎన్. బలరామ్, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రులతో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు అన్ని ఏరియాలకు ప్రతిపాదనలు పంపాలని జనరల్ మేనేజర్ (పర్సనల్), ఐఆర్ మరియు పిఎం సర్క్యులర్ జారీ చేశారు. ఏరియాల వారీగా క్రమబద్ధీకరణ: ఆర్జీ-2 ఏరియాలో 303 మంది, భూపాలపల్లిలో 250 మంది, శ్రీరాంపూర్ లో 241 మంది, ఆర్జీ-3మరియు అడ్రియాలలో 167 మంది, ఆర్జీ-1 లో 156 మంది, మందమర్రి లో 64 మంది, కార్పొరేట్ లో 21 మంది, కొత్తగూడెం లో 20 మంది, మణుగూరు లో 19 మంది, బెల్లంపల్లి లో 11 మంది, ఇల్లందు లో 6 మంది, మొత్తం 1258 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి 1గా క్రమబద్ధీకరించే ఉత్తర్వులు అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు.

# సీతంపేట గ్రామపంచాయతీలో జరిగిన అవినీతికి అంతే లేదు

**వార్డు సభ్యుల తీర్మానాలు లేకుండానే పనులకు ఆమోదం**

**మొరం పేరుతో లక్షల్లో దుర్వినియోగం**

**సహ చట్టంతో బయటపడిన అవినీతి బాగోతం**

**జమ్మికుంట, సెప్టెంబర్ 24, అక్షర రేఖ :** గ్రామ అభివృద్ధి కోసం పనిచేశాడని భావించిన గ్రామ ప్రజలకు ఆ సర్పంచి ఎలాంటి అవినీతికి పాల్పడ్డాడో ఒక్కొక్క అవినీతి బాగోతం బయటకు వస్తుండడంతో గ్రామ ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒక గ్రామంలో ఇంతటి అవినీతి చోటు చేసుకుంటే అధికారులు ఏం చేస్తున్నారు అని ప్రశ్నిస్తున్నారు. ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామంలో మాజీ తాజా సర్పంచ్ మూడెత్తుల వెంకటస్వామి ఐదేళ్ల పదవి కాలంలో జరిగిన అభివృద్ధి, ఆదాయ వ్యయాల వివరాలు కోరుతూ మాజీ తాజా ఎంపీటీసీ సభ్యుడు తెడ్ల ఓదెలు సమాచార హక్కు చట్టం కింద చేసిన దరఖాస్తుతో గ్రామంలో జరిగిన అవినీతి బాగోతం బయటపడింది. గ్రామంలో అభివృద్ధి పనుల పేరుతో జరిగిన అవినీతి వివరాలను బుధవారం మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఓదెలు విలేకరుల సమావేశంలో వెల్లడించారు... పల్లె ప్రకృతి వనం వెనుక నుంచి కొచ్చేరువు వరకు ఒకసారి పని జరిగితే రెండు సార్లు పని జరిగినట్లు బిల్లులు తీసుకున్నాడని తెలిపారు. పల్లె ప్రకృతి వనంలో ఒకసారి మొరం పోసి రెండుసార్లు మొరం పోసినట్లు బిల్లులు తీసుకోవడం జరిగిందన్నారు. పల్లె ప్రకృతి వనం ముందు నుంచి వెళ్లే దారిలో కెనాలి పైన కల్వర్టు నిర్మాణం చేయకుండా నిర్మాణం చేసినట్లు బిల్లు తీసుకున్నాడని అన్నారు. గ్రామానికి చెందిన ఎం.జగదీష్ కు ఎలాంటి ట్రాక్టర్, బ్లేడు బండి, జెసిపి లేనప్పటికీ అతని పేరుతో జంగిల్ కటింగ్ కింద సుమారు మూడు లక్షల వరకు డ్రా చేసుకున్నాడు అని అన్నారు. హనుమాన్ టెంపుల్ నుండి బోయిని మల్లయ్య ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టకున్నప్పటికీ సుమారు 5 లక్షల వరకు బిల్లులు తీసుకున్నాడని రికార్డులో తెలిసిందన్నారు. గ్రామంలో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణాలకు గ్రామ వార్డు సభ్యుల తీర్మానం లేకుండానే, మినిట్స్ బుక్కులో నమోదు చేయకుండానే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మూడెత్తుల పద్మ పేరు పై పనులు చేయించి బిల్లులు తీసుకున్నాడని అన్నారు. ఆ సర్పంచి ఐదేళ్ల పదవి కాలంలో గ్రామపంచాయతీ పరిధిలోని పలు వార్డులలో కంటి తుడుపు చర్యలుగా అక్కడక్కడ మొరం పోయించి సుమారు 15 లక్షల వరకు నిధులు స్వాహా చేశాడని అన్నారు. గ్రామపంచాయతీ సాధారణ ఖర్చులకు సైతం లక్ష రూపాయల వరకు పంచాయతీ నిధుల నుండే ఖర్చు చేశాడని తాము సమాచార హక్కు చట్టం కింద తీసుకున్న సమాచారంతో వెల్లడైందని తెలిపారు. ఒక గ్రామ పంచాయతీ ప్రథమ పౌరుడుగా ఉంటూ గ్రామానికి వచ్చిన నిధులు అన్నిటిని దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడిన సదరు మాజీ తాజా సర్పంచ్ పై



పూర్తిస్థాయిలో విచారణ చేసి దుర్వినియోగానికి పాల్పడిన నిధులను రికవరీ చేయాలని ఇటీవల జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేశామని అన్నారు. తమ గ్రామంలో జరిగిన అవినీతిపై పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు, జిల్లాస్థాయి అధికారులు స్పందించి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేక అధికారిచే విచారణ చేపట్టి పాల్పడిన మాజీ సర్పంచితో పాటు అతనికి సహకరించిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదినం సందర్భంగా అన్నదానం

**విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీర్లపల్లి ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో నిర్వహణ**





**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 24 ( జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** కోల్ బెల్ట్ ముద్దుబిడ్డ, స్నేహశీలి, అందరివాడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ జన్మదినం సందర్భంగా సోమవారం విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీర్లపల్లి ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు ఏడెల్లి శ్యామ్, ఆశ్రమ డైరెక్టర్లు గంట సత్తయ్య, ఎల్. మాధవ రెడ్డి, ఏ. రాంచందర్ రావు, బట్టల వెంకటయ్య గౌడ్, గీత దేవి, జాకా సత్యనారాయణ, సీత రాం రెడ్డి పాల్గొన్నారు. వృద్ధాశ్రమ సిబ్బంది, వృద్ధులు కూడా అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణ కమిటీ గోడపత్రిక ఆవిష్కరణ



**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 24, సిద్దిపేట ప్రతినిధి.** దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణంలో జిల్లా నుండి తన పూర్తి సహాయ, సహకారాలందిస్తానని తెలిపారు దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణ కమిటీ సిద్దిపేట జిల్లా చైర్మన్ సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను సినిమా రూపకంగా తీసుకొస్తున్న చిత్ర దర్శకులు సేనాపతి బుధవారం హైదరాబాద్ నుంచి మంచిర్యాల వెళుతున్న క్రమంలో సిద్దిపేట బైపాస్ రోడ్డు కరీంనగర్ మార్గంలో సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ సింగోజు మురళీకృష్ణ ఆచార్యులతో కలిసి సినిమా నిర్మాణ కమిటీ గోడపత్రికను ఆవిష్కరించారు సేనాపతి.ఈ సందర్భంగా సేనాపతి మాట్లాడుతూ జనం కోసం బ్రతికిన పోరాట యోధులు,మహనీయుల్లో దొడ్డి కొమురయ్య ఒకరని అటువంటి మహనీయుడి జీవిత చరిత్రను సినిమా రూపంలో తెరకెక్కిస్తున్నామని ఈ సినిమాకు జనమే నిర్మాతలుగా మారి ప్రతి జిల్లా నుంచి 30 మందిని సహ నిర్మాతలుగా తీసుకొని కమిటీ వేసి సినిమా నిర్మిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా వివిధ జిల్లాల్లో నిర్మాణ కమిటీ,కళాకారుల ఎంపిక కూడా జరుగుతుందని ఇక మిగతా జిల్లాల్లో కమిటీలు వేశాక కళాకారుల ఎంపిక,శిక్షణ అనంతరం సినిమా చిత్రీకరించి విడుదల చేస్తామని తెలిపారు. త్వరలోనే సిద్దిపేట జిల్లా నిర్మాణ కమిటీ సభ్యుల చిత్రపటాలతో కూడుకున్న గోడపత్రికను ఆవిష్కరించే విధంగా కృషి చేయాలని జిల్లా చైర్మన్ మురళీకృష్ణ ఆచార్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పయ్యావుల ఎల్లయ్య యాదవ్,మోజెస్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే




**జగిత్యాల, సెప్టెంబర్ 24, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో ఒమేగా సుశ్రుత హాస్పిటల్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, ఆపి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ప్రారంభించి అనంతరం క్యాన్సర్, స్వస్తి నారి స్వశక్తి పరివార్ కార్యక్రమం పరీక్షల సరళిని పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, డిఎంహెచ్వో ప్రమోద్,డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్, హెచ్ డిసి సభ్యులు టివి సూర్యం,రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,కొత్త ప్రతాప్,రాజు, ఆర్ఎంఓ సుమన్,గీతిక,మాజీ కౌన్సిలర్ లు కుసరి అనిల్,ముస్కు నారాయణ రెడ్డి, దుమాల రాజ్ కుమార్ వైద్య సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే ఆమరణ దీక్షకు సంపూర్ణ మద్దతు .

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా కే.వి. కృష్ణారావు**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 24** సెప్టెంబర్ 26వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి పర్యవేక్షణ లో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ బి సి లకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నారు . ఈ దీక్షకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా కే.వి.కృష్ణారావు పేర్కొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బి.సి.డిక్లరేషన్ సభలో బి.సి.లకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేసిందని , దానికి అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ అధికారామ్ లో కి వచ్చాక అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం కి పంపింది . రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42 రిజర్వేషన్ ను అమలు జరిగేలా చూడాలని ఏవిధమైన అడ్డంకులు వచ్చినా వాటిని కాంగ్రెస్ పార్టీ పరిస్కరించి ఇచ్చిన మాటను ఖచ్చితంగా నిలబెట్టుకోవాలని , ఆ దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేశారు . బి.సి.ల స్థానిక సంస్థల రిజర్వేషన్ కోసం ఆమరణ దీక్ష కు పూనుకోవటమనేది చాలా గొప్ప విషయం అని అన్నారు . ఈ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో ఉన్న అన్ని బి.సి.సంఘాలు పార్టీల కి అతీతంగా బీసీలు అందరూ మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి , తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , మహాత్మా జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పెళ్ళూరి విజయకుమార్ , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డబోయిన వరలక్ష్మి , కామని అనంత లక్ష్మి , జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ , టౌన్ అధ్యక్షుడు మల్లికార్జున్ , జిల్లా యూత్ అధ్యక్షుడు కూరపాటి సతీష్ , టౌన్ మహిళా అధ్యక్షురాలు గాజుల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు .

## భ్రమరాంబిక అమ్మవారిని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 24, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణం వాణి నగర్ లోని పుల్లూరి నారాయణ ఆశ్రమం శ్రీ భ్రమరాంబికా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంబిక దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. అడవాల జ్యోతి మాట్లాడుతూ దుర్గాదేవి అమ్మలగన్న అమ్మ మూలపుటమ్మ దేశాన్ని సుభిక్షంగా ఉంచుతూ మనల్నందరిని కాపాడుతున్న దైవం దుర్గామాత ఈ అమ్మవారి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలని సకాలంలో వర్షాలు రైతన్నల కండ్లలో ఆనందం చూడాలని అలాగే మన కొరకు అహర్నిశలు పాటుపడుతున్న మనము సుఖంగా నిద్రపోతూ ఉంటున్న అందుకు కారణమైన దేశ సరిహద్దుల్లో రక్షణగా ఉంటున్న సైనికులు వారి వారి కుటుంబాలు చల్లగా ఉండాలని ఆ అమ్మని కోరుకుంటున్నాను బతుకమ్మ చివరి రోజులో ఆడేటప్పుడు మహిళలు తమ



విలువైన వస్తువులను, పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటూ బతుకమ్మ ఆడుకోవాలి అని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబిక సేవా సమితి సభ్యులు పడకంటి వెంకట చారి, ఆరుముళ్ళ ఉమేందర్, జ్ఞానేశ్వర్, నాగరాజు, సాయి నాయకులు మహిళలు తదితరులు ఉన్నారు.

## ఆర్య వైశ్యఆధ్యాత్మిక కుటుంబం వారి ఆధ్వర్యంలో గరుకు స్థంభం ప్రతిష్టాపన

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 23, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలోని స్థానిక వాణినగర్ లోని ధర్మశాల గుడి ప్రక్కన బుధవారం రోజున గరుకు స్తంభం ప్రతిష్టాపన చేశారు. ఈ గరుకు స్థంభం యొక్క విశిష్టత ఏమిటంటే:- మనిషికి దురద పుడితే ఏం చేస్తారు చేతితో గోకుతారు. వీపు భాగం లో ఐతే పుల్ల తోనో మరేదైనా వస్తువునో ఉపయోగిస్తారు. దీని కోసం ప్రత్యేకంగా వెదురుతో చేసిన వస్తువులు సైతం మార్కెట్ లో అందుబాటులో వున్నాయి. మరి ఇదే కష్టం ఒక నోరులేని జీవికి వస్తే అది యెంత వేదనకు గురి అవుతుంది. సాధ్యమైనంత వరకు తనకు తాను శరీరానికి కలిగిన అసౌకర్యాన్ని తొలిగించుకునే ప్రయత్నం చేస్తుంది. అయితే ఆవుకి ఉండే గంగ డోలుకి దురద కలిగితే.. తీర్చుకునేందుకు గరుకు స్థంభాలను ఏర్పాటు చేశారు. ఆవు, గేదె వంటి జంతువులకు దురద వస్తే..తోకతో విసురువుకోవటం, చెట్లకు, గోడలకు బలంగా రుద్దుకోవటం చేస్తాయట. ఇలాంటి సమయంలో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయట. ముఖ్యంగా గోవులకు మెడ క్రింది భాగంలో గంగడోలు ఉంటుంది.అది సున్నితంగా ఉండే శరీరభాగం. గంగ డోలు దగ్గర ఇబ్బంది కలిగినపుడు ఆవులు రోడ్లపై వెళుతూ ఎలక్ట్రికల్ స్తంభాలకు, బైక్ హ్యాండిల్ కు రాసుకుంటాయి. అపుడు కొన్ని ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. దీంతో గోవుల ఇబ్బందులను గమనించిన జగిత్యాల పట్టణం వాణి నగర్ లోని ఆధ్యాత్మిక కుటుంబ సభ్యులు గోవుల అవస్థలు



తీర్చడానికి గరుకు స్తంభాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. గోవు హిందూ సంస్కృతిలో ఎంతో పవిత్రమైనదిగాను, దైవస్వరూపంగా పరిగణించబడుతుంది. గోవు నుంచి లభించే పాలు, పెరుగు, వెన్న వంటి పదార్థాలు ఆరోగ్యకరమైనవిగా, పోషకమైనవిగా పరిగణిస్తారు. అలాగే, గోవు పేడ, మూత్రం కూడా వ్యవసాయంలో ఎరువుగా, క్రిమిసంహారకంగా ఉపయోగపడతాయి. గోవును పూజించడం వలన సకల సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భారతీయుల నమ్మకం. గోమాత పాదాల వద్ద సకల దేవతలు, ఉంటారని హిందువుల నమ్మకం. అలాంటి గోవుల సంరక్షణకు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో ముందుకు వస్తున్నాయి. గోవులను సంరక్షించడం తో పాటు వాటికి కావలసిన ఆహారం నీరు దీని తోపాటు వాటి అవసరాలకోసం గరుకు స్థంభాలను చేయడం పట్ల గో ప్రేమికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నలంద డిగ్రీ కళాశాల లో ఘనంగా( ఎన్ఎస్ఎస్ డే) వేడుకలు




**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 24,అక్షరరేఖ** జాతీయ సేవా పథకం ( నేషనల్ సర్వీస్ స్కీమ్)ఎన్ ఎస్ ఎస్ డేలినలంద డిగ్రీ కళాశాల లో ఘనంగా( ఎన్ఎస్ఎస్ డే) వేడుకలులి జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 24,అక్షరరేఖ న్యూస్ జాతీయ సేవా పథకం ( నేషనల్ సర్వీస్ స్కీమ్)ఎన్ ఎస్ ఎస్ డే సందర్భంగా నలంద డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానం మాత్రమే కాకుండా సమాజంలో భాగం కావాలని, విద్యార్థి దశ నుంచి సామాజిక పరిస్థితులను అర్థం చేసుకోవడం, సేవా రంగంలో ఉండే తృప్తిని ఇతరులకు సేవ చేయడంలో ఉండే ఆనందాన్ని తెలుసుకోవడం ద్వారా జీవితంలో సమాజంలో లేని వారు, అభాగ్యుల పట్ల దయ కలిగి ఉంటారని ,విద్యార్థులు ఉన్నతంగా ఎదిగిన తర్వాత సమాజంలోని అట్టడుగు వర్గాలకు సేవ చేయడం ద్వారా మానసిక తృప్తిని పొందుతూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నలంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ సొంత డబ్బులతో వాల్మీకి ఆవాసంలోని పేద పిల్లలకు దుప్పట్లను పంపిణీ చేశారు వారిని కళాశాల కరస్పాండెంట్, అధ్యాపకులు తోటి విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి సురేష్,ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ వి. జగదీశ్వర్, అకాడమిక్ కోఆర్డినేటర్ నరేందర్ రెడ్డి, కళాశాల కల్చరల్ క్లబ్ కన్వీనర్ చల్లా లక్ష్మణ్ విద్యార్థులు పాల్గొన్నారు. సందర్భంగా నలంద డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానం మాత్రమే కాకుండా సమాజంలో భాగం కావాలని, విద్యార్థి దశ నుంచి సామాజిక పరిస్థితులను అర్థం చేసుకోవడం, సేవా రంగంలో ఉండే తృప్తిని ఇతరులకు సేవ చేయడంలో ఉండే ఆనందాన్ని తెలుసుకోవడం ద్వారా జీవితంలో సమాజంలో లేని వారు, అభాగ్యుల పట్ల దయ కలిగి ఉంటారని ,విద్యార్థులు ఉన్నతంగా ఎదిగిన తర్వాత సమాజంలోని అట్టడుగు వర్గాలకు సేవ చేయడం ద్వారా మానసిక తృప్తిని పొందుతూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నలంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ సొంత డబ్బులతో వాల్మీకి ఆవాసంలోని పేద పిల్లలకు దుప్పట్లను పంపిణీ చేశారు వారిని కళాశాల కరస్పాండెంట్, అధ్యాపకులు తోటి విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి సురేష్,ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ వి. జగదీశ్వర్, అకాడమిక్ కోఆర్డినేటర్ నరేందర్ రెడ్డి, కళాశాల కల్చరల్ క్లబ్ కన్వీనర్ చల్లా లక్ష్మణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సుందిల్ల గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి భూమిపూజ

**మంత్రివర్యులు శ్రీధర్ బాబు చొరవతో**

**నిర్మాణానికి నిధుల మంజూరు**





**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 24 ( జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** సుందిల్ల గ్రామ పంచాయతీ సమీపంలో అంగన్వాడీ కేంద్ర నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్యూఐ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు ఈగ ప్రశాంత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వరలక్ష్మి, సుందిల్ల కార్యదర్శి రమేష్, జనగామ పరమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వరరావు, ప్రచారకమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, కమాన్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్రెడ్డి, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు రేకుంట్ల రవి, ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి బైరిమల్ల దుర్గాప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ తాటి సమ్మయ్యగౌడ్, సీనియర్ నాయకులు గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్, సత్యం గౌడ్, మాటూరి లక్ష్మణ్, యువనాయకుడు వేముల సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో అంగన్వాడీ కేంద్రం లేకపోవడం వల్ల చిన్నారులు, గర్భిణీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తరగతులు ఎం.పి.పి.ఎస్. పాఠశాల వరండాలోనే ఎండ, వాన, చలి, కోతుల బెడదలతో కొనసాగాయని విమర్శించారు. కనీసం పౌష్టికాహారం అందించేందుకు కేంద్రం ఏర్పాటు చేయాలనే తల్లిదండ్రుల విజ్ఞప్తులను అప్పటి పాలకులు పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలల్లోనే అంగన్వాడీ కేంద్ర నిర్మాణానికి భూమిపూజ జరగడం ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కేంద్రానికి నిధులు మంజూరు చేసిన మంథని అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫార్మసిస్టులు ఆరోగ్య రక్షణలో మౌన యోధులు

ప్రాణాలను కాపాడే ఔషధ సేవలకు మన కృతజ్ఞత

**జగిత్యాల్, సెప్టెంబర్24,అక్షరరేఖ. న్యూస్** సెప్టెంబర్25 రోజున ప్రపంచవ్యాప్తంగా ఫార్మసిస్టుల దినోత్సవంను గౌరవంగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న జరుపుకునే ఈ దినోత్సవం మానవ జీవన రక్షణలో ఫార్మసిస్టులు పోషిస్తున్న కీలక పాత్రను గుర్తు చేస్తుంది. వైద్య రంగంలో డాక్టర్లను మనం నేరుగా చూసే వారు అయినా, వెనుకపడున ప్రాణాలను కాపాడే మౌన యోధులు ఫార్మసిస్టులని మనం తరచూ మరిచిపోతుంటాము. ఈ దినం ఆ మరపును తొలగించే అవకాశం. ముందుగా "ఆరోగ్యం గురించి ఆలోచించు ఫార్మసిస్టును గుర్తించు" అనే నినాదం వెనుక ఉన్న గాఢార్థాన్ని మనం విశ్లేషించాలి. మనం అనుకునే ప్రతి ఔషధం ఒక చిన్న గుళిక, సిరప్, ఇంజెక్షన్ మాత్రమే కాదు, అది శాస్త్రంతో మిళితమై జీవన రక్షణగా రూపుదిద్దుకున్న ఒక సాధనం. దానిని రోగికి చేరే వరకు శాస్త్రీయంగా నిర్వహించడం, భద్రపరచడం, సమయానుసారం అందించడం ఇవన్నీ ఫార్మసిస్టు కర్తవ్యాలు. ఫార్మసిస్టు పాత్రను విస్తారంగా అర్థం చేసుకోవాలంటే కొన్ని అంశాలను ప్రత్యేకంగా గుర్తించాలి: సరైన ఔషధం ఎంపిక డాక్టర్ ఇచ్చిన చిట్టీ ప్రకారం, సరైన ఔషధాన్ని తప్పు లేకుండా అందించడం. చిన్న తప్పు జరిగినా ప్రాణ నష్టం కలగవచ్చు. సరైన మోతాదు ఒక మాత్ర ఎక్కువ అయినా, ఒక చుక్క తగ్గినా రోగికి ప్రమాదమే. అందుకే సరైన మోతాదును అచ్చుతప్పుగా అందించడం ఫార్మసిస్టు నైపుణ్యం. సరైన సమయం ఔషధం ఎప్పుడు వాడాలో, ఆహారం ముందు తాగాలా తర్వాత తాగాలా వంటి విషయాల్లో రోగికి అవగాహన కల్పించడం. సరైన నిల్వ కొన్నిచోట్ల ఔషధాలు చల్లని ప్రదేశంలో ఉంచాలి, మరికొన్నివి వెలుతురులో పెట్టకూడదు. ఇలా భద్రపరిచే విధానం తెలియజేయడం. రోగి అవగాహన ప్రతి ఔషధం వాడకం, దుష్ప్రభావం, జాగ్రత్తలు రోగికి వివరించడం. ఇది ఫార్మసిస్టు చేసే సామాజిక బాధ్యత. ప్రపంచవ్యాప్తంగా ఫార్మసిస్టులు ఒకే లక్ష్యం కోసం కృషి చేస్తున్నారు ప్రతి రోగి సరైన ఔషధం వాడి ఆరోగ్యవంతుడు కావాలి. డాక్టర్ రోగాన్ని నిర్ధారిస్తే, ఆ చికిత్సకు జీవం పోసేది ఔషధమే, దాన్ని సక్రమంగా అందించేది ఫార్మసిస్టే. ఈ సందర్భంలో ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిన విషయం



ఫార్మసిస్టు కేవలం ఔషధాలను ఇచ్చేవాడు కాదు, ఆయన ఒక ఆరోగ్య రక్షకుడు, జీవన దార్శనికుడు, మౌన సేవకుడు. అందుకే ఈరోజు మనం ఫార్మసిస్టులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, వారి సేవలను గౌరవిద్దాం. జి.కొటేశ్వరరావు అధ్యక్షులు, భారత ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ తెలంగాణ

## ఉజ్జయిని మహంకాళి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ

శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనం




**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 24 ( జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని ఉజ్జయిని మహంకాళి యూత్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో కొలువుదీరి భక్తులకు ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా మహంకాళి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 3,000 మంది భవానిమాల దారులు మరియు భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. ఉత్సవాల్లో స్థానికులు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందారు.

## ప్రవచన సప్తాహం లో రెండో రోజు శ్రీ అన్నపూర్ణ అష్టకం



శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత సోమేశ్వర స్వామి వారి దేవస్థానం బి.ఎన్.రెడ్డి నగర్ వనస్థలిపురం మరియు వనస్థలిపురం భక్త సమాజం వారు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఈరోజు సాయంత్రం 6:30 గంటలకు నిర్వహిస్తున్న ప్రవచన సప్తహ కార్యక్రమంలో రెండవ రోజు శ్రీ అన్నమరాజు ప్రభాకర రావు గారిచే "అన్నపూర్ణ అష్టకం" ప్రవచన కార్యక్రమం ఆలయ కార్యవర్గ సభ్యులు,మహిళా భక్తులు మధ్య వైభవంగా ప్రారంభమైంది. ముందుగా ప్రవచనాన్ని ప్రారంభిస్తూ దేవాలయ ప్రధాన సభ్యులు శ్రీ సిహెచ్ మంగపతి రావు గారు ఈ ప్రవచన పరిచయం చేస్తూ వారు పద్య బంధకవి, సాహితీ వేత్తని ఎన్నో ఆధ్యాత్మిక పుస్తకాలు రచించి, విశ్లేషించిన అనుభవజ్ఞులని పేర్కొన్నారు. అటువంటి వారి ప్రవచనం ఈ ఆళయంలో నిర్వహించడం భక్తులందరికీ ఎంతో ఉపయోగకరమని ముఖ్యంగా మహిళా భక్తులు ఈ నవరాత్రుల్లో ఈ అన్నపూర్ణ అష్టకం విని తరించాలని పేర్కొన్నారు. శ్రీ అన్నమరాజు ప్రభాకరరావు గారు తన ప్రవచనంతో భక్తులను అలరించారు.. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యవర్గ సభ్యులు ముందుగా ప్రవచన కర్తను పూలమాలతో సత్కరించి ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వనస్థలిపురం భక్త సమాజం వారు తమకు అవకాశం ఇచ్చి ప్రవచనాలు నిర్వహిస్తున్న దేవాలయ కార్యవర్గ సభ్యులకు భక్తులకు సిహెచ్ ఆర్కే మూర్తి మరియు ధర్మాచార్య శ్రీ సుగ్గుణ శ్రీరాములు గారు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు ??

## మున్సిపల్ కమీషనర్ పై దాడి శోచనీయం..

మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్

**జమ్మికుంట, సెప్టెంబర్ 24,అక్షర రేఖ :** మహబూబ్ నగర్ మునిసిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డిపై మాజీ ప్రజా ప్రతినిధి బూతులు తిడుతూ దాడి చేయడం శోచనీయమని, అటువంటి వ్యక్తులపై కటిన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ పక్షాన, కమీషనర్ అసోసియేషన్ పక్షాన తీవ్రంగా ఖండించారు. బుధవారం దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ, మున్సిపల్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడే ఒక అధికారిపై బూతులతో దాడి చేయడం సరైన పద్ధతి కాదని, అధికారితో ఎలా ప్రవర్తించాలో తెలియని వ్యక్తులపై తక్షణమే ప్రభుత్వం, ఉన్నతాదికారులు స్పందించి మున్సిపల్ అధికారులపై, సిబ్బందిపై దాడులు కమీషనర్ పై దాడి చేసిన వ్యక్తిపై నాన్ బెలబుల్ కింద అరెస్టు చేయాలని అయన ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు. పగలు అనక, రేయి అనక ప్రజల కోసం, పట్టణ అభివృద్ధి కోసం కష్టించి పనిచేసే డిపార్ట్మెంట్ మున్సిపల్ మాత్రమేనని, ఇలాంటి దాడి చేసిన వ్యక్తిపై భవిషత్తులో ఎన్నికల్లో పోటి చేయకుండా



కటిన చర్యలు తీసుకోవాలని, లేనియెడల ఈ పోరాటం ఆగదని, ఈ పోరాటాన్ని ఉదృతం చేస్తామని, మునిసిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డి వెంట జమ్మికుంట మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నామని, ఆయనకు జమ్మికుంట మునిసిపల్ పక్షాన సంఘీభావం తెలిపారు. దాడి చేసిన వ్యక్తిపై కటిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ.ఈ వికాస్, జేఏఓ రాజశేకర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, వార్డు ఆఫీసుర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు అండగా సిపిఐఎం శాస్త్రీయంగా ఆర్ఆర్ఆర్ ఆ లైన్. మెంట్ ఉండాలి.

**అక్షర్ రేఖ ప్రతినిధి యాచారం సెప్టెంబర్ 24. 9 .2025** సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు రాష్ట్రంలో ఆయా ప్రాజెక్టుల మూలంగా భూమిని నష్టపోయి నిర్వాసితులకు సిపిఐ(ఎం) అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు రాష్ట్ర జాతీయ రోడ్డు ప్రాజెక్టులతో పాటు ప్రాంతీయ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ ఆర్) నిర్మాణం సందర్భంగా భూములను కోల్పోయే బాధితులను ఆదుకుంటామని చెప్పారు. ప్రభుత్వంపై ఒత్తిడి చేసి నిర్వాసితులకు న్యాయం జరిగేలా ఉద్యమాలు. పోరాటాలు చేపడుతామని ప్రకటించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మాకినేని బసవపున్నయ్య భవన్లో ఆర్ఆర్ ఆర్ ప్రభావిత జిల్లాలు. మండలాల సిపిఐఎం నాయకులతో సమావేశం నిర్వహించారు. దీనికి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు . తెలంగాణ రైతన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ అధ్యక్షత వహించగా. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి. సారంపల్లి మల్లారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఆయా ప్రాజెక్టులు. పథకాలను అమలు చేస్తున్న సందర్భంగా అత్యధి గంగ భూసేకరణ చేస్తున్నాయన్నారు. దీని మూలంగా పేద ప్రజలు. రైతులు తమకున్న కొద్దిపాటి భూములను కోల్పోవాల్సి వస్తుందని చెప్పారు. రైతుల భూములు బలవంతంగా తీసుకుంటే స్వయించబోమన్నారు. ఆర్ ఆర్ ఆర్ అలైన్ సమస్యలు తెలుసుకొని ఉద్యమిస్తున్నట్టు తెలిపారు . రైతులు. స్థానిక పేదలకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాల దేనిని అభిప్రాయపడ్డారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమిస్తామని అన్నారు. భూ నిర్వాసితుల కోసం పోరాటం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆర్ ఆర్ ఆర్ విషయంలో కాంగ్రెస్. బిఆర్ఎస్ రాజకీయ ప్రయోజనం కోసం చూస్తున్నాయి. ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలి. భూ సేకరణ సందర్భంగా వేలాది ఎకరాలు నష్టపోతున్న రైతులు. పేదల ప్రజల తరఫున



సిపిఐఎం పోరాటం చేస్తుంది. ఈ ప్రాజెక్టు కోసం 45 వేల ఎకరాల భూమితో పాటు రూ 22 వేల కోట్లు అవసరమవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. భారీ స్థాయిలో రైతుల భూములు తీసుకోవడం ఏ మాత్రం సరికాదు. రైతుల ప్రయోజనాల కోసం సిపిఐఎం పోరాడుతుంది. చట్ట ప్రకారం భూ సేకరణ చేయాలి టీ సాగర్ ఆర్ ఆర్ ఆర్తోపాటు ఇతర ప్రాజెక్టుల కోసం చట్ట ప్రకారమే భూ సేకరణ చేయాలి. పర్యావరణం గురించి పట్టించుకోవాలి. ప్రభుత్వం కోసం చేస్తే 70 శాతం రైతులు. ప్రజలు ఒప్పుకోవాలి. ప్రైవేటు కోసం చేస్తే 80 శాతం అంగీకరించాలి. ప్రభుత్వ భూమిని అయిన పట్టా భూమితో సమానంగా కాస్తులు ఉండే రైతులకు పరిహారం ఇవ్వాలి. భూ సేకరణను అడ్డుకుంటే కేసులు పెట్టడం ఎంత మాత్రం సరికాదు ప్రభుత్వ భూములే తీసుకోవాలి సారంపల్లి మల్లారెడ్డి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రభుత్వ భూములే తీసుకోవాలి. రైతులు. పేదలని ముట్టుకోవద్దు . 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలి పరిహారం విషయంలో రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు. రాష్ట్రంలో 25 లక్షల ఎకరాలు భూమి ఉంది. వాటిని అభివృద్ధి కోసం వాడుకోవాలి ఈ సమావేశానికి ఆర్ ఆర్ ఆర్ భూ సేకరణ బాధిత 8 జిల్లాల నుంచి సిపిఐఎం నాయకులు హాజరయ్యారు యాదాద్రి భువనగిరి. నల్లగొండ. రంగారెడ్డి. మహబూబ్నగర్. మెదక్. సంగారెడ్డి. సిద్దిపేట. వికారాబాద్ తత్తెర జిల్లాలోని 22 మండలాల నుంచి నాయకులు సమావేశానికి వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక భూసేకరణ వ్యవహారంపై చర్చించారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది

**బోనకల్ అక్షర రేఖ** కళాశాల ప్రిన్సిపల్ మరియు ఎన్ ఎస్ ఎస్ చైర్మన్ శ్రీమతి నళిని శ్రీ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం మహాత్మా గాంధీ జన్మదినం ( 1869) 100 సంవత్సరాల తర్వాత అనగా 1969 సెప్టెంబర్ 24వ తేదీన అప్పటి కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ వి కే ఆర్ వి రావు , 37 విశ్వవిద్యాలయాల్లో 40000 వేల విద్యార్థులతో ప్రారంభించడం జరిగింది.ఎన్ఎస్ఎస్ యొక్క సైద్ధాంతిక ధోరణి గాంధీ ఆదర్శాల నుండి ప్రేరణ పొందింది . జాతీయ సమైక్యతను మరియు సామాజిక సామరస్యాన్ని అభ్యసించడం . శ్రమ విలువ తెలుస్తుంది. నాయకత్వ లక్షణాలను మరియు ప్రజాస్వామ్య వైఖరిని పొందడానికి ఎన్ఎస్ఎస్ దోహదపడుతుంది అని వివరించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం లో ఎన్ఎస్ఎస్ పాత్ర జాతీయ సేవా పథకం యొక్క ప్రధాన లక్ష్యం సామాజిక సేవ ద్వారా వ్యక్తిగత వికాసం విద్యార్థులలో సామాజిక , సంక్షేమ ఆలోచనలను పెంపొందించడం మరియు ఎటువంటి పక్షపాతం లేకుండా సమాజాన సేవ అందించడం ఈ కార్యక్రమం ఉద్దేశం. ఎన్ఎస్ఎస్ యొక్క నినాదం " నాకోసం కాదు నీకోసం " . సామాజిక జీవనం మరియు బాధ్యతలను పంచుకోవడానికి అవసరమైన సామర్థ్యాన్ని పెంపొందించడానికి అత్యవసర




పరిస్థితులు మరియు పకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ఉపయోగపడుతుంది. తమ జీవితంలో వచ్చే సమస్యలను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటారు. గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత, మూఢనమ్మకాల పైన అవగాహ సదస్సుల లో పాల్గొనడం ద్వారా సమాజ అభివృద్ధికి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు దోదపడతారని తెలియజేశారు. అధ్యాపకులు జోనాతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేందర్, ప్రియ కుమార్ రెడ్డి, ఏ యు యం కృష్ణ,శాంతి ప్రియ, యు డి సీ మదర్, జస్వంత్, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాలలో ఘనంగా జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం.




**జగిత్యాల , సెప్టెంబర్ 24, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోగా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ యాద రామకృష్ణ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి జాతీయ సేవా పథకం అనేది గొప్ప కార్యక్రమమని, విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక దృక్పథం,జాతీయ సమైక్యతను నెలకొల్పుతోందని సమాజంలోని యువత యొక్క పాత్రను తెలియజేస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి సమాజ సేవలో పాల్గొనాలని విద్యార్థులను ఉద్దేశించి చెప్పడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్ రామకృష్ణ డిగ్రీ పీ.జీ కళాశాలల ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం.డి అప్సర్, జె.రాకేష్ అధ్యాపక,అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారూ.

## స్వచ్ఛతా ప్రమాణాలపై విద్యార్థుల్లో అవగాహన పెంచాలి

డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి




**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 24 ( జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అనారోగ్యాలు దరిచేరవని రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, చెత్తను రీసైక్లింగ్‌కు అనుకూలంగా తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసే పద్ధతులు పాటించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, సానిటరీ జవాన్ అశోక్, ఎకో వారియర్స్ ప్రతినిధులు శివకృష్ణ, కరుణాకర్, మహేందర్, కళాశాల అధ్యాపకులు, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు. ఇక స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాత్" నినాదంతో గురువారం ఉదయం గోదావరి పుష్కర ఘాట్ వద్ద శ్రమదానం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## వైరాలో వాహనాలను తనిఖీ చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్..

పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్** సెప్టెంబర్ 24 వైరాలో ప్రధాన రహదారులపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలను వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ బుధవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలకు సరైన పత్రాలు లేని వాటిపై కేసులు నమోదు చేశారు. ప్రతి వాహనాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం ఎంవీఐ మాట్లాడుతూ వాహనాలకు అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. లేనిపక్షంలో నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని వెల్లడించారు. రోడ్డు భద్రత సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడుకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. కాలం చెల్లిన వాహనాలను నడిపితే సీజ్ జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది ఉన్నారు.

## అన్నపూర్ణ దేవిగా మూడవ రోజు అమ్మ వారి దర్శనం...

**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 24, సిద్దిపేట ప్రతినిధి..** శ్రీ సాయి నగర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈరోజు దుర్గా భవాని మాతను అన్నపూర్ణ దేవిగా అలంకరణ చేసి భక్తులకు దర్శనం కలగచేశారు.



.శరన్నవరాత్రులలో మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణా దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారు. భిక్షాందేహి కృపావలంబన కరీ, మాతాన్నపూర్ణేశ్వరీ!' అని ప్రార్ధిస్తూ ఈ రోజున ఆది పరాశక్తిని శ్రీ అన్నపూర్ణాదేవి గా అలంకరించి, ఆరాధిస్తారు. .అన్నం పరబ్రహ్మ స్వరూపం. సాక్షాత్ అన్నపూర్ణాదేవి కటాక్షం. ఆ పరమాత్మే ఆది భిక్షువుగా బిక్షను స్వీకరించినట్లుగా మనకు అనేక పురాణ గాథల ద్వారా తెలుస్తోంది. అన్నం ప్రతి జీవిలోనూ ప్రాణశక్తికి ఆధారం. అందుకే మనం భోజనం చేసే ముందు ప్రతిసారి అన్నం ఆ భగవంతుని ప్రసాదంగా భావించి కృతజ్ఞత తెలియజేస్తే ఎంతో సంతృప్తిగా స్వీకరించగలుగుతాం.. జీవకోటికి ప్రాణాధారం అయిన అన్నం అన్నపూర్ణాదేవి అధీనం. పరమేశ్వరునికే బిక్ష వేసి ఆది భిక్షువుని చేసింది కనుక మనమందరం ఈ రోజున వామ హస్తమున అక్షయమైన అన్న పాత్ర, దక్షిణ హస్తమున ఒక గరిటతో భక్తులకు ప్రసాదిస్తున్న మాతను మనో నేత్రంతో దర్శించుకుంటూ అన్నపూర్ణా అష్టోత్తరనామాలతో అమ్మవారిని పూజించుకుని, పునితులమౌతము... శ్రీ సాయి సభ్యులు..

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వికలాంగుల కోసం ప్రత్యేక సదరం శిబిరం

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లోని హెచ్‌ఎఫ్ నగర్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి గారి ఆధ్వర్యంలో వికలాంగుల కోసం ప్రత్యేక సదరం శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరానికి గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు, వివేక్ వెంకటస్వామి గారు, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య గారు ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి గారు, కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్ గారు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య గారు మాట్లాడుతూ “వికలాంగ సోదర సోదరీమణుల కోసం సదరం / సర్టిఫికెట్ అత్యంత అవసరం. ఈ శిబిరం ద్వారా వైద్యుల చేత ఆరోగ్య పరీక్షలు జరిపి, తక్షణమే సర్టిఫికెట్లు అందజేస్తున్నాం” అని తెలిపారు. రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి గారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో సదరం శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఆనందదాయకం. వికలాంగ సోదర సోదరీమణులు



ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలి. ఈ సర్టిఫికెట్లు కలిగి ఉంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపాధి, ఆర్థిక సహాయాలు పొందే అవకాశం ఉంటుంది. వికలాంగుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది. మా వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య గారి ఆధ్వర్యంలో అన్ని డిపార్ట్మెంట్లను ఒకే చోటకు రప్పించి పరీక్షలు నిర్వహించి, వికలాంగులకు సదరం సర్టిఫికెట్లు అందిస్తున్నాం. ఒక వికలాంగుడిగా వీరయ్య గారు వికలాంగుల సాధక బాధకాలు బాగా తెలుసు. రాష్ట్రంలో ఎక్కడ అవసరం ఉన్నా వికలాంగుల దగ్గరికే అధికారులు వెళ్లి సేవలు అందిస్తున్నారు. ప్రజా పాలనలో ప్రజల వద్దకే



అధికారులను తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. గత 10 ఏళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఈ విధమైన పరిస్థితి లేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలా సేవలు అందించామో, మళ్లీ ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన అందిస్తున్నాం. ఈ శిబిరంలో అనేక మంది వికలాంగులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. స్థానిక ప్రజలు, లబ్ధిదారులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ మొదటిసారి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఒకే చోట అన్ని డిపార్టుమెంట్లు రావడం అభినందనీయం అని పేర్కొన్నారు.

## మృతరాలి కుటుంబానికి, “వెంపటి. సురేష్ “ఆర్థిక భరోసా



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 24** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని ఎదులాపురం నందు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, వెంపటి సురేష్ బాబు , మృతురాలు గరిక చుక్కమ్మ, కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించారు. ఎల్ల వేళలా మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎటువంటి సహాయానికయినా... మేమున్నామని కుటుంబానికి, భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్యా సురేష్ నాయక్ , పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి. చారి , మున్సిపాలిటీ నాయకులు వెంపటి వెంకన్న , పసుపులేటి సత్యనారాయణ,కే. సురేష్ రెడ్డి,జేడీ, వేర్పుల వీరు , ఉగ్గ రామస్వామి , తదితరులు పాల్గొన్నారు.

## యం.వెంకటాయపాలెం లో 9,700 మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రెవెన్యూ,

గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 24** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం యం.వెంకటాయపాలెం గ్రామంలో గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాము నిర్మాణానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు భూమిపూజ చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 9,700 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి భూమిపూజ చేశామన్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసి పోయినా రైతుల కోసం 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా ఇచ్చామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పైలెట్ ప్రాజెక్టు కింద రైతులకు ఉపయోగ పడే విధంగా కోల్డ్ స్టోరేజ్ నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ??అనంతరం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు మిర్చిని నందిగామ,జగ్గయ్యపేట,ఖమ్మం



కోల్డ్ స్టోరేజ్ లలో నిల్వ చేసేవారన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోల్డ్ స్టోరేజ్ నిర్మించాలని సూచించారన్నారు. రాష్ట్రంలో కార్పొరేషన్ కు ఎక్కడా కోల్డ్ స్టోరేజ్ లేదని ఆయన చెప్పారు. అందుకే పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో పాలేరు నియోజకవర్గంలో మిర్చి రైతుల కోసం కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండటంతో కార్పొరేషన్ కు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలో గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో గోదాములను నిర్మించడానికి ముందుకొచ్చామని ఆయన చెప్పారు.

## ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం కార్యక్రమంలో రాష్ట్ర గృహ,

రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 24** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం మరియు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పేదలకు సన్నబియ్యం ఇస్తుంది. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గనికి మూడువేల ఐదు వందల ఇళ్ళు ఇస్తుందని ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా కొనసాగిస్తున్న ప్రభుత్వం కి మనందరం అండగా ఉండాలని ఆయన చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని అప్పుడే శ్రీనివాస రెడ్డి మరింత పని చేస్తారని ఆయన తెలిపారు. అందరు కలిసికట్టుగా ఉండి పని చేయాలని ఆయన అన్నారు.

## రోడ్లను పరిశీలించిన డిఈ, ఏఈ

ప్రజల కోసం ముందగు: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్



**తరిగొప్పుల (అక్షర రేఖ) సెప్టెంబర్:24** జనగామ నియోజకవర్గం ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు, పోతారం గ్రామాల సరిహద్దులో ఉన్న కల్వర్ట్ గత సంవత్సరం భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్నది ఈ విషయాన్ని తరిగొప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గమనించి జనగామ నుండీ సోలిపురం వరకు వచ్చే ఆర్టీసీ బస్ రాక పజలు ఇబ్బందులకు గురవుతున్నారు. జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళారు. జనగామ నుండి సొలిపురం వెళ్ళవలసిన బస్ రాకపోవడంతో ప్రజలు డీఈ,



ఏఈ లతో మాట్లాడి యాదగిరి గౌడ్ ను స్వయంగా ముందడుగు వేసి రహదారి మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని యాదగిరికి చెప్పడం జరిగింది. మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ కల్వర్ట్ కారణంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నవి ప్రజల ప్రాణాలు దృష్టిలో ఉంచుకొని వెంటనే మరమ్మతులు చేపట్టాం నిత్యం తరిగొప్పుల నుండి మద్దూర్ మండల కేంద్రానికి వెళ్ళే వాహనాలు ఎక్కువగా ఈ మార్గాన్నే వినియోగిస్తారు కాబట్టి రహదారి బాగుపడటం అత్యంత అవసరం అని పేర్కొన్నారు. రెండు గ్రామాల ప్రజలు అభినందనలు తెలిపారు.

## గాజల అలంకారం దర్శనము ఇచ్చిన సువర్ణ దుర్గ అమ్మవారు



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్24, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలోని దరూర్ కోదండ రామాలయం కల్యాణ వేదిక ఆవరణలో దసరా నవరాత్రుల లో భాగంగా బుధవారం రోజున అమ్మవారికి గాజుల తో అలంకారం చేసి భక్తులకు దర్శన భాగ్యం కలిపించారు రాత్రి అమ్మవారికి సప్త హారతి ఇచ్చారు

# ఆరోగ్యమే మహా భాగ్యం



జగిత్యాల జిల్లా సెప్టెంబర్24 అక్షర రేఖ న్యూస్ ఆరోగ్యంగా ఉండడం అత్యవసరం అయితే నిజానికి అది పెద్ద విషయం కాదు ఎప్పుడంటే ప్రతి వారు రోజుకు కనీసం 7000 నుండి 20000 అడుగులు తప్పకుండా నడవాలి యువకులు బాడ్మింటన్ ఫుట్బాల్ లాంటి వ్యాయామం కలిగించే ఆటలు ఆడవచ్చుఇంకా జిమ్ కు వెళ్ళవచ్చు నడి వయసు లో ఉన్నవారు కూడా క్రికెట్ ఫుట్బాల్ తప్ప మిగతా ఔట్డోర్ గేమ్స్ ఆడవచ్చువారానికి కనీసం ఐదు రోజులు ప్రాణాయామం యోగా సూర్య నమస్కారాలు మెడిటేటషన్ చేస్తే ఆరోగ్యం బాగుండి దియాబెటిక్ బిపి లాంటి జబ్బులకు దూరంగా ఉండవచ్చుమీరేమీ తిన్నా దాన్ని అరిగించుకునేలా వ్యాయమమంచెయ్యాలి మందులు వేసుకోవాలి అని డాక్టర్ చెబితే మానకుండా తప్పక వేసుకోవాలి వంశపారంపరంగా జబ్బులు సమస్యలు వున్నవాళ్లు బలమైన ఆహారం తీసుకుంటూ తరచుగా హెల్త్ చెకప్ చేయించుకుంటూ ఉండాలి అందరూ ముఖ్యంగా 55o వాళ్లు జాగ్రత్తగా చూసి నడవడం బాత్రూం లో తలుపు వేసుకోకుండా ఉండడం జారకుండా ఉండడం అత్యవసరం దేనికి హడావిడి కంగారు పడకుండా తమ పని చేసుకోవడం చాలా మంచిది ఆహారం తోనే ఆరోగ్యం సిద్ధిస్తుంది కాబట్టి శరీరానికి ఎంత అవసరమో అంటే అంతే ఆహారం తీసుకోండి కొంచెం తక్కువగా తిన్న లాభం తప్ప నష్టం లేదు మీ మైండ్ లేని పోనీ ఆలోచనలతో పాడు చేసుకోకుండా ప్రశాంతంగా ఉండండి కనీసం ఏడు గంటలు చక్కగా నిద్రపోవడం అలవాటు చేసుకోండి చేసుకోండి మనిషి కి డబ్బు అవసరమే కాని ఆరోగ్యం లేకపోతే డబ్బు ఉండి ఏమి లాభం అందుకే అందరి మొదటి ఛాయస్ ఆరోగ్యం కాపాడుకోవడం కావాలిఆరోగ్యమే మహా భాగ్యం అని బ్రతికున్నన్నాళ్లుమర్చిపోకూ దదు బి మల్లికార్జున దీక్షిత్ ఫ్యామిలీ కౌన్సిలర్ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ సెల్ 91333 20425

## జాతీయ స్థాయి డాడ్జీబాల్ పోటీలకు ఆక్స్ఫర్డ్ అభ్యాస స్కూల్స్ విద్యార్థులు ఎంపిక




**జగిత్యాల జిల్లా అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్24** జగిత్యాలలోని ఆక్స్ఫర్డ్ అభ్యాస స్కూల్ విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలోని ఏపీజే అబ్దుల్ కలాం స్టేడియంలో నిర్వహించిన మూడవ జూనియర్స్ డార్జిబాల్ నేషనల్ సెలక్షన్ ట్రాయల్స్ లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు ఈ సెలక్షన్స్ లో అభినవ్ రోహన్, శ్రీ చందన, అవని, యశస్విని, సిరి చందన, యశశ్రీ, రెహానుద్దీన్ శశాంక్ నవంబర్ లో గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భోగ రవి ప్రసాద్ – శ్రీదేవి మరియు అధ్యాపక బృందం మరియు పి ఈ టి లు యశ్వంత్, మధుకర్ అభినందించడం జరిగింది.

## పొచమ్మతల్లి కమాన్ ఏర్పాటు



**జగిత్యాల,సెప్టెంబర్24, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణములోని రాంబజార్ లో కొలువై ఉన్న కోరిన కోరికలు తీర్చే తల్లి భక్తుల కొంగు బంగారం శ్రీ గాజుల పొచమ్మతల్లి ఆలయ సమీపంలో రహదారి పై భక్తులకు సౌకర్యార్థం పెద్ద కమాన్ ను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, గాజుల లలిత, డాక్టర్ రాచకొండ శ్రీనివాస్ నాగరత్న ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ...

?? అభిమానుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కందాళ...



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 24** ??ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ నందు శ్రీరంగం అనిల్ కుమార్ పొన్నెకల్ కుసుమ వెంకటేశ్వర్లు కొండాపురం జాల నాగేశ్వరరావు ఏదులాపురం గరిక చుక్కమ్మ .పాలేం మునిగంటి సావిత్రమ్మ,కొత్తకొండ రవీందర్,కొలిచలం నాగేశ్వరరావు,పోట్ల సరోజనమ్మ,రెంటాల చిన్న వెంకన్న,బెత్తంపూడి వెంకమ్మ గూడూరుపాడు కుర్రి ఆదిలక్ష్మీ,దరిపల్లి సరోజనమ్మ మంగళగూడెం ఉసికల ద్రాక్షరాణి పొల్లేపల్లి మరికంటి యాదగిరి,బురుగడ్డ లక్ష్మీనారాయణ, నాగెల్లి రమేష్ కుటుంబాలను పరామర్శించి, ఓదార్చి,మనో ధైర్యాన్ని కల్పించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి ??అనారోగ్యంతో బాధపడుతున్న సింహాద్రి నగర్ దరిపల్లి జయమ్మ గూడూరుపాడు పడిగల వెంకటేశ్వర్లు,మంకెన చంద్రయ్య ని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితుల గురుంచి అడిగి తెలుసుకున్నారు.

## నేడు జగిత్యాల్లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**జగిత్యాల, సెప్టెంబర్ 24, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలోని వాణీ నగర్ లో హిందూ బంధువులకు, స్వయం సేవకులకు అందరికి ఆహ్వానం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా 2025 సెప్టెంబర్ 25 గురువారం రోజున సాయంత్రం 5 గంటలకు వాణీనగర్ దసరా ఉత్సవం గీతావిద్యాలయం గ్రౌండ్ లో నిర్వహించడం జరుగుతుంది జగిత్యాల జిల్లా పట్టణంలోని హిందూ బంధువులు కార్యక్రమానికి హాజరై హిందూ ఐక్యత చూపవలసింది గా కోరుతున్నాము ఆర్ఎస్ఎస్ గణవేష్ ( యూనిఫామ్) ఉన్నవారు వేసుకొని రాగలరు. గణవేష్ లేనివారు కూడా హాజరు కాగలరు. మహిళలు , పిల్లలు కూడా హాజరు కాగలరు. హిందు బందువులందురు హాజర్ అయి ఐక్యతను కాపాడండి

## ఆరోగ్య రక్షణలో ఔషధ నిపుణుడు అజ్ఞాత రక్షకుడి అమూల్య సేవలు

ప్రతి మందు సురక్షితంగా చేరినపుడు ఆరోగ్యం సురక్షితం



**గొల్లపల్లి, గురువారం, 25 సెప్టెంబర్ అక్షర రేఖ న్యూస్** ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న జరుపుకునే ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవం మనకు ఒక లోతైన సందేశాన్ని అందిస్తుంది ఔషధ నిపుణులు ప్రజారోగ్య రక్షణలో అజ్ఞాత సైనికులుగా ఉన్నారు. వారు కేవలం మందులు ఇచ్చేవాళ్ళు కాక, రోగికి సరైన మోతాదు, సరైన సమయం, సరైన విధానం, భద్రత, నిల్వ మార్గాలను సూచిస్తూ సమాజ ఆరోగ్యాన్ని కాపాడతారు. ఔషధ వినియోగంలో ఒక చిన్న పొరపాటు కూడా తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అందువల్ల రోగి ఆరోగ్య రక్షణలో ఔషధ నిపుణుల సలహా అవసరం. వారు రోగి పరిస్థితిని పరిగణించి, మందుల పరస్పర ప్రతిస్పందన, దుష్ప్రభావాలు, నిల్వ విధానం వంటి అంశాలపై సమగ్ర మార్గదర్శకత్వం అందిస్తారు. రోగికి అవగాహన కల్పించడం, అవసరమైతే కుటుంబ సభ్యులకు సూచనలు ఇవ్వడం కూడా ఔషధ నిపుణుల ముఖ్య బాధ్యత. ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవ సందర్భంలో, భారత ఔషధ గ్రాడ్యుయేట్స్ ఆలోచించు : ఔషధాన్ని ఆలోచించు” అనే ప్రధాన అంశంపై సదస్సును నిర్వహిస్తోంది. ఈ సదస్సు ద్వారా ప్రజలకు ఔషధ వినియోగంలో జాగ్రత్తలు, సురక్షిత మోతాదు, నిల్వ విధానాలపై అవగాహన కల్పించడం మరియు ఔషధ నిపుణుల ప్రాధాన్యతను గుర్తు చేయడం లక్ష్యం. ఇది ఒక బహుముఖ అవగాహన వేదికగా ఉంటూ, ప్రజారోగ్య పరిరక్షణలో ఔషధ నిపుణుల పాత్రను మరింత బలపరుస్తుంది. ప్రజారోగ్య రక్షణలో ఔషధ నిపుణుల సేవలను గుర్తించడం, వారికి సమగ్ర అవగాహన కల్పించడం, సరైన స్థానం ప్రజల ఆరోగ్య భద్రతకు అజ్ఞాత రక్షణ కవచం లాంటిది. ఈ ప్రత్యేక దినం ప్రతి మనిషికి ఒక గుర్తింపు కావాలి ం ఔషధ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవడం, ఔషధ నిపుణులను గౌరవించడం, వారి సలహాలను పరిగణించడం. ఈ విధంగా మాత్రమే మన సమాజం ఆరోగ్యంగా నిలుస్తుంది. ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్ అధ్యక్షులు, కమ్యూనిటీ ఔషధ నిపుణుల అసోసియేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్రం. ట్రెజరర్, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్రం. ఐ.పి.జి.ఎ. ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత.

# తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే

-మొదటిపేజీ తరువాయి

డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారు.

**రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా?**

రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా? కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**పూటకో మాట మాట్లాడి పరువు తీసుకుంటున్నరు..**

మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18.06.2025 నాడు ఏమన్నడు కృష్ణా బేసిన్ మీద 500 టిఎంసీలకు బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి, ఆ తర్వాత ఏ ప్రాజెక్టులైన కట్టుకోండి అన్నడు. మొన్న సెప్టెంబర్ 13న జరిగిన నీటి పారుదల శాఖ సమీక్షలో ఇదే ముఖ్యమంత్రి ఏమంటడు.. కృష్ణా జలాల్లో 904 టీఎంసీల వాటా సాధించి తీరాలె అంటడు. ఉత్తం ఏమో 763 టిఎంసీల రైట్ షేర్ అంటడు, ముఖ్యమంత్రి ఏమో ఓ సారి 500 టీఎంసీ అంటడు. ఓసారి 904 టీఎంసీలు అంటడు. పూటకో మాట మాట్లాడి పరువు తీసుకుంటున్నరు. వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారు అని హరీశ్‌రావు నిలదీశారు.

**నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు కేసీఆర్..**

కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు.. డబ్బా కొడుతున్నడు ఉత్తం. అదనపు టిఓఆర్ ప్రకారం, మేము కృష్ణా జలాల్లో మొత్తం 935 టీఎంసీల వాటా సాధించేందుకు గ్రౌండ్ తయారు చేసినం. 811 టీఎంసీలు, 195 సర్ ప్లస్ వాటర్ షేర్, 45 టీఎంసీల పోలవరం వాటర్. ఇప్పుడు వీళ్లు ఏం అంటున్నరు 904 టీఎంసీలే మా న్యాయమైన వాటా అంటున్నరు. ఒక బాధ్యత లేదు, రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. ఉత్తం ఏమంటారు.. 512:299 నీటి వాటాను బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చిందట. చారిత్రక అన్యాయాన్ని సరి చేస్తున్నరట. ఛీ నోరు తెరిస్తే పచ్చి అబద్ధాలు. ముఖ్యమంత్రి అంతే, నీళ్ల మంత్రి కూడా అంతే. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు.

**తెలంగాణకు తీరని చారిత్రక ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ**



కృష్ణాలో 299:512 వాటా ఇచ్చి, తెలంగాణకు తీరని చారిత్రక ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ. 18.10.2013 నాడు ఉమ్మడి ఏపీ జస్టిస్ శ్రీ కృష్ణ కమిటికి రిపోర్టు ఇచ్చింది. ఇదే రిపోర్టును శాసనసభలోనూ పెట్టారు. తెలంగాణకు కృష్ణాలో 299, ఏపీకి 512 ఇచ్చినం అని అందులో క్లియర్‌గా ఉంటుంది. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హక్కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు.

తెలంగాణ పట్ల మా చిత్తశుద్ధికి, నిజాయితీకి నిదర్శనం ఇది. 299ని మేం ఒప్పుకోలేదు. ట్రిబ్యునల్ వేయడంలో ఆలస్యం అవుతుందని మొదటి అపెక్స్ కౌన్సిల్ 2016లో చెప్పినం. రెండో అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో అడిగితే షకావత్ సుప్రీం కోర్టులో కేసు వాపస్ తీసుకోవాలని చెప్పిండు. అప్పుడు కేసు విత్ డ్రా చేసుకొని, సెక్షన్ 3ని సాధించింది బిఆర్ఎస్. మేం 299 శాశ్వత ఒప్పందం చేసుకుంటే, సెక్షన్ 3 ఎందుకు అడిగాము, అపెక్స్ కౌన్సిల్ ఎందుకు పోయాము, ఎందుకు సుప్రీంకు పోయాము? సెక్షన్ 3పై తెలంగాణ వాదనలు ముగింపు దశలో ఉన్నాయి. ఇలాంటి సమయంలో అవగాహన లేకుండా, పిచ్చి పిచ్చిగా మాట్లాడితే తీర్పును ప్రభావితం చేయవా? 17.2.2025 నాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న అగ్రిమెంట్ లో ఏముంది. అదే తాత్కాలిక ఒప్పందం వీళ్లు కూడా చేసుకున్నరు. దీని గురించి ఏమంటరు ఉత్తం? అందులో ఏముంది ఫైనల్ అవార్డు వచ్చే దాక 50:50 చేసుకుందామని మీ సెక్రెటరీ రాసిండు. అదే డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ 28 లెటర్లు రాసి అడిగింది.299 మేము ఒప్పుకోము అని ఎంత ప్రయత్నం చేసినం. పోరాడినం. ఇన్ని చెప్పాక కూడా 299 కు బిఆర్ఎస్ ఒప్పుకున్నది అని దుష్ప్రచారం చేసే వాళ్లను ఏమనాలో.. వాళ్లే చెప్పాలె అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి**

సమక్క సాగర్‌పై డబ్బా ప్రచారం.. సమ్మక్క సారక్క బ్యారేజ్‌కు మంత్రి ఉత్తమ్ అనుమతులు సాధించినట్టు చెప్పుకుంటున్నడు.

కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీఎంసీ ల సామర్థ్యంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం. అన్ని డైరెక్టరేట్ల నుంచి అన్ని రకాల అనుమతులు సాధించినం. బ్యారేజీ కట్టినం. నీటిని కూడా లిఫ్టు చేసుకుంటున్నం. కాంగ్రెస్ వచ్చాక ఓ అండ్ ఎం డబ్బులు ఇవ్వక దేవాదులకు నీళ్లు లిఫ్టు చేయకపోతే, బిఆర్ఎస్ నిలదీసింది కూడా. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్క ఎన్‌వోసీ మినహా అన్ని అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఆపడంలో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ సమ్మక్క సాగర్ విషయంలోనూ అదే చేసింది. 2023 ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎన్‌వోసీ రాకుండా చేసారు అని హరీశ్‌రావు తెలిపారు.

**నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు**

ఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్‌వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు బిల్డప్ ఇస్తున్నరు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. సమ్మక సాగర్ విషయంలో కాంగ్రెస్ చేసిందేం లేదు. అంతా డంబాచారం, డబ్బా ప్రచారం. ఆల్మట్టి హైట్ పెంపుపై ఎందుకు మౌనం.. తెలంగాణ కాంగ్రెస్, కర్ణాటక కాంగ్రెస్ కలిసి చేస్తున్న ద్రోహం ఇది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి, బిహార్‌కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నడు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదు. కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలి. కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? బనకచర్ల రూపంలో కృష్ణా నీళ్లను ఏపీ కొల్లగొడితే మౌనం. ఇప్పుడు కర్ణాటక కొల్లగొడుతుంటే మౌనం. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఈ నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే నువ్వు చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు అని హరీశ్‌రావు హెచ్చరించారు.

## నేడో, రేపో రిజర్వేషన్ల జీవో?

-మొదటిపేజీ తరువాయి

అవకాశాలు కూడా కొట్టిపారేయలేమని అధికారవర్గాల సమాచారం. కాగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించి జీవో జారీ అయ్యి తమకు అందిన వెంటనే రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఆగమేఘాలపై ఎన్నికల షెడ్యూల్ జారీ చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. మరుసటిరోజు నోటిఫికేషన్‌ను విడుదల చేయొచ్చునని తెలుస్తోంది.

**పీఆర్ శాఖ కసరత్తు ముమ్మరం**

బుధవారం సచివాలయంలోని పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో.. పీఆర్ఆర్‌డీ డైరెక్టర్, ఇతర అధికారులు ఇప్పటికే ఖరారైన రిజర్వేషన్లకు అనుగుణంగా జీవో జారీకి కసరత్తు నిర్వహించినట్టు తెలిసింది. బుధవారంలోగా రిజర్వేషన్ల ఖరారు సమాచారాన్ని అందించాలంటూ కలెక్టర్లను పంచాయతీరాజ్ శాఖ ఆదేశించిన సంగతి తెలిసిందే. కాగా ఈ మేరకు అందిన సమాచారాన్ని అధికారులు క్రోడీకరించి పెట్టుకున్నట్టు తెలుస్తోంది. అంతకుముందు జిల్లా స్థాయిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో జరిగిన రిజర్వేషన్ల ఖరారు చేసిన కసరత్తును బుధవారం సైతం సీఎస్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి, పీఆర్ఆర్‌డీ డైరెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షించారు.

**ఎన్నికలు అసలు ఉంటాయా?**

స్థానిక ఎన్నికలకు వివిధ శాఖల పరంగా సన్నాహాలు ముమ్మరంగా సాగుతుండగా.. మరోవైపు అసలు స్థానిక ఎన్నికలు ఉంటాయా? అనే సందేహాలు కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు. బీసీలకు 42 శాతం జీవో న్యాయస్థానాల్లో నిలబడకపోయినా, ఇతరత్రా ఆటంకాలు ఏవైనా ఎదురైనా ఎన్నికలు ఆగే అవకాశం ఉందని అంటున్నారు. అయితే ఈ నెలాఖరుకల్లా ఎన్నికలు జరపాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు జరుగుతున్న కసరత్తును, రిజర్వేషన్ల అంశాన్ని హైకోర్టుకు తెలియజేసి..ఎన్నికల నిర్వహణకు మరింత గడువు అంటే నవంబర్ ఆఖరులోగా నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతికోరే అవకాశం ఉందని అంటున్నారు.

**రిజర్వేషన్ల ఖరారు ఇలా..**

నూతన పీఆర్ చట్టానికి అసెంబ్లీ ఆమోదించిన సవరణలకు అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల ప్రకారం వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీ అధ్యక్షులు, జెడ్‌పీటీసీలు, జెడ్పీ ఛైర్మన్ పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఎస్టీ, ఎస్సీ, బీసీలు ఇలా అన్ని కేటగిరీల్లో మహిళలకు 50 శాతం రిజర్వ్ చేశారు. షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్ సీట్లన్నీ కూడా ఎస్టీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా, మొత్తం సీట్లలో 50 శాతానికి తగ్గకుండా చేశారు. ఈ ఏరియాల్లోని మండల అధ్యక్షుల పదవులన్నీ కూడా ఎస్టీలకే రిజర్వ్ చేశారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ రిజర్వేషన్ల ఖరారును పంచాయతీరాజ్ కమిషనర్, మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ స్థానాలను జిల్లా కలెక్టర్లు, మండలాల్లో ఎంపీటీసీ రిజర్వేషన్లను ఆర్డీవోలు ఖరారు చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ఆధారంగా...బీసీ రిజర్వేషన్లను కులగణన (ఎస్ఈఈఈపీసీ) సర్వే 2024 ప్రకారం పూర్తి చేశారు.

## జీతాలకు 20 శాతం

-మొదటిపేజీ తరువాయి

హరియాణా, గోవా రాష్ట్రాలు..ఉద్యోగుల జీతాల కోసం 20% కంటే ఎక్కువగా వెచ్చించాయి. కేవలం 4 రాష్ట్రాలు (గుజరాత్, కర్ణాటక, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర) మాత్రం 10%కంటే తక్కువ ఖర్చు పెట్టాయి. ఈ రెండు జాబితాల్లోనూ తెలంగాణ లేదు. 2022%–%23లో రాష్ట్రం ఉద్యోగుల జీతాల కోసం 13.38% ఖర్చు పెట్టింది. పింఛన్ల కోసం ఈ ఏడాదిలో 5 రాష్ట్రాలు 15% అంతకంటే ఎక్కువ ఖర్చు పెట్టగా, 14 రాష్ట్రాలు 10%–%15% వెచ్చించాయి. తెలంగాణలో మాత్రం ఉద్యోగుల పింఛన్ కోసం 8.21% ఖర్చయింది.

‘ అప్పులకు వడ్డీల కింద వెచ్చించడంలో తెలంగాణ దేశంలోనే 9వ స్థానంలో ఉంది. 2022%–%23లో జరిగిన మొత్తం ఖర్చులో 11.33% నిధులను వడ్డీల కింద రాష్ట్రం చెల్లించింది. ‘ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులను తెలంగాణ ఎక్కువగా జీతాలు, ఇతర ఖర్చుల కోసం వినియోగిస్తోంది. 2022%–%23లో 36 శాతం గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులను స్థానిక సంస్థల ఉద్యోగులకు జీతాలు, ఇతర ఖర్చుల కోసం వినియోగించగా, ఆస్తుల కల్పన కోసం కేవలం 0.003 శాతం మాత్రమే వెచ్చించింది.

‘ సబ్సిడీల రూపంలో అత్యధికంగా పంజాబ్ 16.93% ఖర్చు పెట్టగా, అరుణాచల్ ప్రదేశ్ ఒక్క రూపాయి కూడా సబ్సిడీల కోసం ఇవ్వలేదని కాగ్ గణాంకాలు చెబుతున్నాయి. సబ్సిడీల కోసం ఎక్కువ ఖర్చు పెడుతున్న రాష్ట్రాల్లో గుజరాత్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లు ఉన్నాయి. తెలంగాణ 2022%–%23లో సబ్సిడీల కోసం 5% నిధులను వెచ్చించింది.

‘ ఏడాది మొత్తం పెట్టిన ఖర్చులో భారీ ప్రాజెక్టుల కోసం తెలంగాణ ఖర్చు పెట్టింది 7.31%మాత్రమే.

‘ షేర్లు, ఈక్విటీలు, సెక్యూరిటీలు, టర్మ్ డిపాజిట్లు, ఇతర పెట్టుబడుల కోసం ఆ ఏడాదిలో పెట్టిన మొత్తం ఖర్చులో తెలంగాణ కేవలం 0.09% మాత్రమే వెచ్చించింది.

## నియామకాలు జరుపుకోవచ్చు



హైదరాబాద్

గ్రూప్–1 మెయిన్స్ విషయంలో టీజీపీఎస్సీకి తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ర్యాంకులను రద్దు చేస్తూ.. మెయిన్స్ పేపర్లను మళ్లీ దిద్దాలన్న సింగిల్ బెంచ్ తీర్పును బుధవారం డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. దీంతో గ్రూప్–1 నియామకాలకు లైన్ క్లియర్ అయ్యింది.

గ్రూప్–1 ర్యాంకర్లకు ఊరట ఇస్తూ నియామకాలు జరుపుకోవచ్చని.. అయితే ఆ నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని రిక్రూట్‌మెంట్ బోర్డుకు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. టీజీపీఎస్సీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తదుపరి విచారణను వచ్చే నెలకి వాయిదా వేసింది.

గ్రూప్–1 మెయిన్స్ ర్యాంకింగ్‌లో అవకతవకలు జరిగాయన్న అభ్యంతరాల నడుమ దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు.. ఆ ర్యాంకులను రద్దు చేస్తూ ఈ నెల 9వ తేదీన సంచలన తీర్పు ఇచ్చింది. తిరిగి రీవాల్యుయేషన్ నిర్వహించాలని, కుదరకుంటే రీ ఎగ్జామ్ కండక్ట్ చేయాలంటూ రిక్రూట్‌మెంట్ బోర్డుకు 8 నెలల గడువు విధించింది. ఈ తీర్పుతో ర్యాంకర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయగా.. మరోవైపు టీజీపీఎస్సీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ రిట్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. సింగిల్ బెంచ్ తీర్పును అసంబద్ధంగా అడ్వొకేట్ జనరల్ వాదించారు. 14 ఏళ్ల తర్వాత గ్రూప్–1 నిర్వహించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పారదర్శకంగా పరీక్ష నిర్వహించింది. గ్రూప్–1 నిర్వహణ రూల్స్‌లో.. రీవాల్యుయేషన్ అనేది లేదు. కేవలం రీకౌంటింగ్ మాత్రమే ఉంది. కాబట్టి ఈ తీర్పు సహేతుకం కాదు అని డివిజన్ బెంచ్(%వశ్రీఖఅస్త్రుఖు ఎఅస్త్రప్ర జశిబతీ ఐఅజఅఐఅఖశీఅ దీవఅష్ట్ర%) దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న డివిజన్ బెంచ్.. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ నియమకాలు జరుపుకోవచ్చని క్లియరెన్స్ ఇచ్చింది.

# కోటీ 33 లక్షల ఎకరాల్లో పంటలు

హైదరాబాద్

రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్‌లో వ్యవసాయ శాఖ అంచనాలకు అనుగుణంగా రికార్డు స్థాయిలో వివిధ రకాల పంటలు 100 శాతానికి పైగా సాగయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈసారి 1.32 కోట్ల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ ప్రణాళిక రూపొందించగా, అంతకన్నా ఎక్కువగా 1.33 కోట్ల ఎకరాల్లో పంటలు సాగవడం గమనార్హం. గత సంవత్సరం వానాకాలం సీజన్‌లో 1.28 కోట్ల ఎకరాల్లో పంటలను వేయగా, ఈసారి సుమారు 5 లక్షల ఎకరాల్లో అధికంగా సాగు చేశారు. ఇందులో అత్యధికంగా వరి అంచనాల కన్నా 5 లక్షల ఎకరాల్లో అధికంగా సాగైంది. 62.47 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని వ్యవసాయ శాఖ ప్రణాళిక రూపొందించగా, అందుకు భిన్నంగా ఏకంగా 67.30 లక్షల ఎకరాల్లో (107 శాతం) వరి సాగైంది. వరి తరువాత అత్యధికంగా పత్తి 46 లక్షల ఎకరాల్లో సాగవడం గమనార్హం. అంటే ఈ రెండు పంటల విస్తీర్ణమే ఏకంగా 1.13 కోట్ల ఎకరాలు. మిగతా అన్ని పంటలు కలిపి మరో 20 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి.

**పెరిగిన మొక్కజొన్న సాగు విస్తీర్ణం**

రాష్ట్రంలో ఈసారి మొక్కజొన్న కూడా అంచనాను మించి సాగైంది. రాష్ట్రంలో 5.21 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగవుతుందని అంచనా వేయగా, 6.44 లక్షల ఎకరాల్లో ఈ పంటను సాగు చేశారు. ఆరుతడి పంటగా మెట్ట ప్రాంతాల్లోనే కాకుండా సాగునీరు లభ్యత ఉన్న చోట కూడా ఈసారి మొక్కజొన్నను సాగు



చేయడం గమనార్హం. గత సంవత్సరం 5.23 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న వేయగా, ఈసారి 1.20 లక్షల ఎకరాల్లో అధికంగా సాగు చేశారు. మొక్కజొన్న తరువాత అధికంగా కందులు 4.91 లక్షల ఎకరాల్లో సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ తెలిపింది. ఆదిలాబాద్, సంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సోయాబీన్ కూడా ఈసారి అధికంగానే సాగైంది. ఇవి కాకుండా వేరుశనగ, పెసర, జొన్న, మినుములు వంటి పంటలను కూడా సాగు చేసినప్పటికీ విస్తీర్ణం కొన్ని వేల ఎకరాల్లోనే ఉంది. కాగా ఈసారి చెరుకు పంట గత సంవత్సరం కన్నా దాదాపు రెండింతలు 35,641 ఎకరాల్లో సాగవడం విశేషం. నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల్లో చెరుకును సాగు చేసినట్లు తెలుస్తోంది.

# వినియోగదారుల కొరకు టిజి యన్పిడిసీఎల్ యాప్

జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం

**జగిత్యాల, సెప్టెంబర్ 24,అక్షరరేఖ న్యూస్** వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో భాగంగా సాంకేతిక పరంగా వినియోగదారులకు సౌకర్యంగా ఉండే విధంగా టీజీ ఎన్పీడీసీఎల్ యాప్ ను రూపొందించడం జరిగిందని 20 ఫీచర్లతో టీజీ ఎన్పీడీసీఎల్ యాప్ ఉందని జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం అన్నారు.మొదట వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లో ప్లేస్టోర్ లో టీజీ ఎన్పీడీసీఎల్ అని టైపు చేసి డౌన్ లోడ్ చేసుకొని సేవలు పొందగలరని కోరుతున్నామన్నారు. ఇందులో 1) రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్ : ఎక్కడైనా ఎటువంటి సంఘటన జరిగిన ఇందులో జిపిఎస్ లొకేషన్ ద్వారా వినియోగదారుని ఫోన్ లోని కెమెరా నుండి ఆ సంఘటను ఫోటో తీసి పంపవచ్చు తద్వారా రిపోర్ట్ నేరుగా సంబంధిత అధికారికి వెళ్తుంది. వెంటనే ఆ అధికారి స్పందించి ఆ సమస్యను పరిష్కారం చేస్తారు . 2) కన్స్యూమర్ గ్రీవెన్సెస్: న్యూ కంప్లైంట్ : వినియోగదారునికి సంబంధించిన సమస్యలను నేరుగా ఇందులో పొందుపరచవచ్చును. వారి మీటర్ నెంబర్ సమస్య తాలూకు వివరాలు ఇందులో నమోదు చేస్తే ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతుంది.విద్యుత్ కు సంబంధించిన ప్రతి అంశం పై ఫిర్యాదు చేసుకునే సౌకర్యం ఇందులో ఉందని వివరించారు . కంప్లైంట్ స్టేటస్ : ఫిర్యాదు చేసిన సమస్య స్టేటస్ ను ఇందులో చూసుకునే సౌలభ్యం ఉందన్నారు . రి ఓపెన్ కంప్లైంట్ : ఫిర్యాదు చేసిన సమస్య పై సంతృప్తి చెందక పోతే మరల పునరావృతం చేసుకునే వీలుందన్నారు .3) సెల్ఫ్ రీడింగ్ :ఇందులో వినియోగదారులు సెల్ఫ్ రీడింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగింది. ప్రతి నెల వారి విద్యుత్ బిల్లులను స్వయంగా సెల్ఫ్ మీటర్ రీడింగ్ చేసుకోవచ్చన్నారు . 4) పే బిల్స్: నెల వారి విద్యుత్ బిల్లులను వినియోగదారుల సర్వీస్ నెంబర్ నమోదు చేసుకొని చెల్లించవచ్చు ఇది చాల సులభం , సౌకర్యవంతం, వేగవంతం , సురక్షితం. సమయం ఆదా చేసుకోవచ్చు.కేవలం రెండు నిమిషాల్లో చెల్లించవచ్చు . మారుతున్నా కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కటి డిజిటలైజేషన్ గ మారుతుంది కనుక ఇలా చెల్లింపుచేయడం శ్రేయస్కరం . 5) బిల్ హిస్టరీ :వినియోగదారులు చెల్లించిన విద్యుత్ బిల్లుల చెల్లింపు గత చరిత్ర ఇందులో చూసుకోవచ్చని తద్వారా ప్రతి నెల బిల్లు ఎంత వస్తుంది పోల్చుకోవచ్చని అన్నారు . అలాగే విద్యుత్ వినియోగం ఏ నెల ఎంత పెరిగిందని చూసుకోవచ్చని తద్వారా పొదుపు చేసుకొని బిల్లు తగ్గించుకోవచ్చన్నారు . 6) ఆన్ లైన్ పేమెంట్ హిస్టరీ : ఆన్ లైన్ ద్వారా చెల్లించిన తాలూకు సమాచారం ఇందులో ఉంటుందని వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లించిన సమాచారం ఇందులో వినియోగదారులు తెలుసుకోవచ్చని తెలిపారు . 7) కొత్త కనెక్షన్ తీసుకునేందుకు కావాల్సిన వివరాలు : కొత్త కనెక్షన్ కు కావాల్సిన డాక్యుమెంట్ల వివరాలను ఇందులో పొందుపరచబడినవని తెలిపారు. ఎల్టి , హెచ్ టి సర్వీసుల కు చెల్లించవలసిన రుసుము వివరాలు ఉన్నాయని వాటికీ అనుగుణంగా చెల్లించవచ్చని పేర్కొన్నారు . అలాగే టిజీ ఎన్పీడీసీఎల్ పోర్టల్ , మీ సేవ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు .8) లింక్ ఆధార్ మొబైల్ : వినియోగదారుల ఆధార్, మొబైల్ నంబర్లు లింక్ చేసుకోవడం వలన విద్యుత్ బిల్లుల ప్రతి సమాచారం ప్రతి నెల ఫోన్ లకు సమాచారం అందుతుందని ,అలా సమాచారం రావడం వలన వెంటనే యాప్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చని అన్నారు . 9) డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులెటర్ : వినియోగదారుల నెల వారి విద్యుత్ వినియోగం తాలూకు మీటర్ రీడింగ్ వివరాలు ఇందులో పొందుపరుస్తే బిల్లు తాలూకు పూర్తి సమాచారం వివరాలు చూపడం జరుగుతుందని చెప్పారు . 10) కొత్త కనెక్షన్ ఎలా తీసుకోవాలి : కొత్త విద్యుత్ కనెక్షన్ తీసుకోవడానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇందులో పొందు పరచడం జరిగిందని, ఆ వివరాల అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు . 11) పేరు ,లోడ్ మార్పు గురించి : విద్యుత్ మీటర్ పేరు మార్పు గురించి సవివరాలు , లోడ్ గురించి వివరాలు ఇందులో ఉన్నాయని , ఇందులోని వివరాల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు . 12) పవర్ కంజంప్షన్ గైడ్ లైన్స్ : విద్యుత్ ఉపకరణాలు ఎంత వాడితే ఎంత విద్యుత్ వినియోగం అవుతుందో ఇందులో వివరించారు. 13) టారిఫ్ డీటెయిల్స్ : విద్యుత్ వినియోగం చార్జీల వివరాలు క్యాటగిరీల వారీగా ఇందులో సవివరంగా ఉంటాయని , గృహ వినియోగదారులు , గృహేతర వినియోగదారులు , పరిశ్రమలు తదితర వివరాలు క్యాటగిరీల వారీగా చార్జీల వివరాలు పొందుపరచడం జరిగిందని తెలిపారు . 14) ఎనర్జీ సేవింగ్ టిప్స్ : ఇందులో విద్యుత్ ఉపకరణాలు వాడుతున్నపుడు ఆచరించవలసిన పొదుపు సూచనలు విపులంగా పేర్కొన్నబడ్డాయని , విద్యుత్ పొదుపు చేయడానికి సూచనలను అనుసరించి విద్యుత్ ను పొదుపు గా వాడుకోవాలని కోరుతున్నారు . 15) సేఫ్టీ టిప్స్ :విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలను వివరించడం జరిగిందని , ఎప్పటికప్పుడు వినియోగదారులను అప్రమత్తం చేస్తున్నామని విద్యుత్ అనేది ప్రమాదకరం అని ప్రతి ఒక్కరు గుర్తించాలని, స్వీయ నియంత్రణ ముఖ్యమని,ఎట్టి పరిస్థితిల్లో స్వంతంగా రిపేర్లు చేయకూడదని ఈ సందర్భంగా కోరారు . 16) ఫీడ్ బ్యాక్ : వినియోగదారులకు అందిస్తున్న సేవల పట్ల ఇక్కడ వారి అభిప్రాయాన్ని పంచుకోవచ్చని,ఇది చాల ముఖ్యం అని అందుకు అనుగుణంగా మార్పులు దోహదపడుతుందని చెప్పారు . 17) మై అకౌంట్ : మై అకౌంట్ లో వినియోగదారుల పూర్తి వివరాలు ఉంటాయని వారి మీటర్ తాలూకు వివరాలు, తదితర సమాచారం ఉంటుందని అన్నారు . 18) వినియోగదారుల బిల్లు సమాచారం:వినియోగదారుల బిల్లు తాలుకు సమాచారం ఉంటుందని , ఇందులో వినియోగదారుల సర్వీస్ నంబర్ ను నమోదుచేసి బిల్లు వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు . 19) వినియోగదారుల పరిధిలోని అధికారి వివరాలు :వినియోగదారుల పరిధిలోని అధికారి ని సంప్రదించాలంటే ఇందులో నుండి తెలుసుకోవచ్చని అన్నారు . వినియోగదారులకు ఎటువంటి సందేహాలు ఉన్న మీ పరిధిలోని అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని అన్నారు . ఇలా అధికారిని సంప్రదించే అవకాశం చేర్చడం జరిగిందని వివరించారు . 20) కాంటాక్ట్ ఆజ్ : ఇందులో 24/7 పనిచేసే టోల్ ఫ్రీ నంబర్లు ఉంటాయని , సమస్యల పరిష్కారం కొరకు సంప్రదించి , సమస్యలను పరిష్కరించే వెసులుబాటు ఉందని అన్నారు . ఆ టోల్ ఫ్రీ నంబర్లు 18004250028,1912




# దసరా పండుగకు టీజీఎస్ఆర్టీసీ పెంచిన అదనపు బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలి

**హిందువుల పట్ల ఆర్టీసీ చూపుతున్న వివక్షతను వ్యతిరేకేస్తూన్నాం**

**మంథని డిపో మేనేజర్ కు వినతి పత్రం సమర్పించిన విశ్వహిందూ పరిషత్ నాయకులు**

**మంథని :** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ దసరా పండుగను పురస్కరించుకుని 50 శాంతం అదనపు బస్సు చార్జీలను పెంచుతు హిందువుల పట్ల చూపుతున్న వివక్షతను వ్యతిరేకేస్తున్నామని, పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని విశ్వహిందూ పరిషత్ మంథని ప్రకండ.డిమాండ్ చేసింది. బుధవారం మంథని బస్టాండ్ లో బస్సు డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ కు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నాయకులు పెంచిన అదనపు చార్జీలను తగ్గించాలని, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దసరా పండగను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట రోడ్డు రవాణా సంస్థ 50శాతం చార్జీలు పెంచాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఇది పల్లె వెలుగు బస్సులకు కూడా వర్తిస్తాయని చెప్పడం జరిగిందన్నారు. కేవలం హిందువుల పండగలు వచ్చినపుడు మాత్రమే ఆర్టిసి చార్జీలను పెంచడం గర్హనీయమన్నారు. ఈ రాష్ట్రంలో హిందువులు రెండవ తరగతి పౌరులా అని ప్రశ్నించారు. రంజాన్ మాసంలో, క్రిస్మస్ కు బస్సు చార్జీలు పెంచకుండా కేవలం హిందువుల పండగలకి మాత్రమే పెంచడం అనేది హిందువుల పట్ల చూపుతున్న వివక్షకు తార్కాణం కదా అన్నారు. హిందువుల పండగలప్పుడు మాత్రమే ఆర్టిసి బస్సుల మెయింటేన్స్ పెరుగుతుందా అన్నారు. ఇప్పుడు పెట్రోల్ ,డీజిల్ ధరలు కూడా పెరగలేదు కదా మరి మీరు 50 శాతం అదనపు చార్జీలు ఎందుకు హిందువుల మీద రుద్దుతున్నారన్నారు. వెంటనే పెంచిన 50శాతం అదనపు చార్జీలను రద్దు చేయాలన్నారు. హిందువుల దసరా పండగ దృష్ట్యా వాళ్ళు సొంత గ్రామాలకు వెళ్లి సంతోషంగా పండుగ జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భావిస్తే ఈ పండగసీజన్లో 50శాతం రాయితీ ఇవ్వాలని విశ్వ హిందు పరిషత్ మంథని ప్రకండ డిమాండ్ చేస్తున్నదని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్త, ధర్మజాగారణ జిల్లా ప్రముఖ్ కనుకుంట్ల స్వామి,ఉపాధ్యక్షులు రావుల సతీష్,బోట్ల ఆంజనేయులు, కార్యదర్శి బత్తుల సత్యనారాయణ,సహాయ కార్యదర్శులు గుండా శ్రీనివాస్, నామని నగేష్, సత్సంగ్ ప్రముఖ మెడగోడి రాజమౌళి, సామజిక సమరసత ఎరుకల పోశం,గోరక ప్రముఖ నూక శ్రీనివాస్, మందిర్ మట్ ప్రముఖ కొమురవెల్లి హరీష్, దొరగోర్ల రవీందర్, తుర్పాటి రాము, కనదునురి ఈశ్వర్, మాచిడి శ్రీధర్ లు పాల్గొన్నారు.



# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

**మంచిర్యాల :** ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించడం కోసం వైద్యులు సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారి 63 నిర్మాణంలో భాగంగా భూసేకరణ కార్యక్రమానికి సంబంధించి అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని చెప్పారు వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా ధ్రువపత్రాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ డి.ఈ. సజ్జత్ భాషా ఈ.ఈ. లక్ష్మీనారాయణ ఎ.ఈ.ఈ. అనూషఎసంబంధిత అధికారులు తదితరులు

## మణుగూరు బీసీ మహిళా కమిటీ నూతన పదవులు

**మణుగూరు సెప్టెంబర్ 24 (అక్షర రేఖ) న్యూస్ ప్రతినిధి దారెల్లి రాజేష్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం, మణుగూరులో బీసీ క్యాంపు ఆఫీసులో ఈరోజు బీసీ మహిళా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహిళా మండల అధ్యక్షురాలు బాసెట్టి కవిత , పెద్దలు జీవి , రెండు జిల్లాల ఇన్‌ఛార్జి రాష్ట్ర కార్యదర్శి బుర్ర సోమేశ్వర్ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సాంబశివరావు,, మండల కోశాధికారి పోదిల వీరబాబు, మండల సహాయక కార్యదర్శి ముత్యం రమేష్ , బుర్ర సదానందం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల బీసీ మహిళా కమిటీకి నూతన బాధ్యతలను కేటాయించారు. అందులో భాగంగా ..మండల ప్రచార కమిటీ కార్యదర్శిగా బొల్లు నర్సమ్మ ముదిరాజ్ . మండల ఉపాధ్యక్షురాలిగా చింత విజయలక్ష్మి . మండల కోశాధికారిగా గూడారపు శిరీష .మండల గౌరవ సలహాదారుగా రోహిణి యాదవ్ నియమితులయ్యారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఈరోజు నుండి అధికారికంగా తమ తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ మహిళా సంఘటిత శక్తి సమాజంలో మార్పుకు దారితీస్తుందని, బీసీ హక్కుల సాధన కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం చివరలో జై బీసీ జై జై బీసీ నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ బుర్ర సోమేశ్వర్ గౌడ్, మణుగూరు మండల గౌరవ అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పెనుగొండ సాంబశివరావు, మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం కోశాధికారి పోదిల వీరబాబు, బీసీ సంఘం కమిటీ సభ్యులు గుర్రం శ్రీనివాస్ ,మధు, బీసీ సంక్షేమ సంఘం మహిళా కమిటీ అధ్యక్షులు, బాసెట్టి కవిత, ప్రధాన కార్యదర్శి, బింగి రమాదేవి, గౌరవ అధ్యక్షురాలు, జయమ్మ, కోశాధికారి, శిరీష, మరియు కొత్తగా నియమితులైన వారు తదితరులు పాల్గొన్నపదవుల

## జిల్లా ఎస్పీ ని కలిసిన లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గం




**జగిత్యాల , సెప్టెంబర్ 24, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించారు నూతనంగా ఎన్నికైన వారి ని ఎస్పీ అభినందనలు తెలియజేసారు. లారీ ఓనర్స్ ట్రాఫిక్ కు అనుగుణంగా, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ఉండాలని తెలియజేశారు. ఓవర్ లోడ్ లారీలు నడపద్దు అని తెలిపారు

## ఇందిరమ్మ ఇండ్లకి ఇసుక కొరత తీర్చాలి




**అలంపూర్, సెప్టెంబర్ 24(అక్షర రేఖ) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత తీర్చాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు జిల్లా అధికారులను కోరారు. ఈ సమస్యపై బుధవారం మానవపాడు మండల కేంద్రంలోని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మానవపాడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ఎంపిక అయిన లబ్ధిదారులకు సకాలంలో ఇసుక అందక నిర్మాణాలు ఆగిపోయాయని అన్నారు.ఒక టిప్పర్ ఇసుకకు ఆన్లైన్లో చలాన్ రూ.15 వేల 600 కట్టి నెలలు గడుస్తున్న లబ్ధిదారులకు ఇసుక అందడం లేదని విమర్శించారు. ఇసుక వ్యాపారులు తుమ్మిళ్ల నుండి ఇసుక అక్రమంగా తెచ్చి ఒక టిప్పర్ రూ.26 వేలకు అమ్ముతున్నారని అన్నారు. ప్రభుత్వానికి ఆన్లైన్లో ఇసుక కోసం చలాన్ కట్టిన సకాలంలో ఇసుక రాకపోవడంతో ఇసుక వ్యాపారుల దగ్గర కొనుగోలు చేసి ఒక టిప్పర్ కు పదివేల రూపాయలు లబ్ధిదారులు నష్టపోతున్నారని అన్నారు. వ్యాపారం చేసుకోవడానికి దొరుకుతున్న ఇసుక ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు దొరకకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రోజులు గడిచే కొద్దీ సిమెంటు స్టీల్ ధరలు పెరుగుతాయని స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వస్తే ఎన్నికల కోడ్ తో బిల్లులు రావని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు చలాన్ కట్టిన వెంటనే ఇసుక అందేలా చూడాలని లేనియెడల లబ్ధిదారులతో కలిసి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి కేకే మధు నాయకులు శేఖర్, ప్రభాకర్, రంగన్న, భీముడు తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ కిక్ బాక్సింగ్ సంఘాలతో జాగ్రత్త

**కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలి**

**తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి**

**హైదరాబాద్ :** కిక్ బాక్సింగ్ పేరిటనకిలీ సంఘాలు ఇచ్చే బోగస్ సర్టిఫికెట్లు తో క్రీడాకారులకు నష్టం కలిగించవద్దని తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.ఈరోజు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం మహిపాల్ కోశాధికారి పి శ్రీనివాస్ లు మాట్లాడుతూ, తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, మరియు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ గుర్తింపు ఇచ్చిన ఏకైక సంఘం అని, జాతీయ కిక్ బాక్సింగ్ సంస్థ వాకో ఇండియా కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ ను యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం గుర్తించిందని తెలిపారుతెలంగాణ రాష్ట్రంలో అన్ని అధికారిక గుర్తింపులు ఉన్న ఏకైక సంస్థ తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ 2017లో స్థాపించబడి అప్పటినుండి దాని పరిధిని దినదినం విస్తరిస్తూ దాదాపు 25 జిల్లాల్లో పటిష్టమైన సభ్యత్వం నాయకత్వం ఉందని వారు తెలిపారు.ఉండగా కొంతమంది అనధికారికంగా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ పేరిట చెల్లుబాటు కానీ రిజిస్ట్రేషన్ లతో క్రీడాకారులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీని నుండి కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వారు నిర్వహించే పోటీలకు వారు ఇచ్చే సర్టిఫికెట్లకు ఎటువంటి గుర్తింపు లభించదని వారు తెలిపారు. కాబట్టి బోగస్ సంఘాలతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కిక్ బాక్సింగ్ క్రీడా పట్ల వారికి అభిమానం ఉంటే తమతో కలిసి పని చేయాలని అంతేకానీ చెల్లుబాటు కానీ సంఘాలు పెట్టి క్రీడాకారుల మోసం చేయడం తగదన్నారు.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com